బిస్మిలో
మీకు కావలసిన అన్ని డిజైనులలో
స్కూల్ యూనిఫారం క్లాత్‌ను పొందండి
పాటిల్ డ్రెసెస్
సుల్తాన్‌బజార్, హైద్రాబాద్ .... (ఫోన్: 41853)

స్థాపితము 1926 రిజిష్టర్ నెం.-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 160 * హైద్రాబాద్ 17—6—1963 సోమవారము * 4 పేజీలు 7 నయాపైసలు

విద్యార్థులకు శుభవార్త!
ఎస్. ఆర్. మల్లయ్య
స్టేషన్‌రోడ్, నిజామాబాద్.
ప్రభుత్వ ప్రచురణ స్కూల్ పుస్తకములు, ఆటలకు పుస్తకములు, స్టేషనరీ, చేత, విదేశీ కాగితం సరసమైన ధరలకు లభించును.

రోదసీ యాత్రకు తొలిమహిళతో 6 వ వోస్టాక్ ప్రయోగం

అంతరిక్ష పరిశోధనల్లో రష్యాకు మరో ఘనత

మాస్కో, జూన్ 16

ప్రప్రథమంగా అంతరిక్షంలోనికి ఒక మహిళను పంపిన యశస్సు, ఘనత నేడు రష్యాకు దక్కింది.

ప్రపంచపు తొలి రోదసీ యాత్రికురాలు 26 సంవత్సరాల అవివాహిత యువతి, పేరు వలెన్‌టైనా వ్లాడిమిరోవా తెరిష్కోవ్. "వోస్టాక్ 6" రోదసీ నౌకలో తెరిష్కోవ్ గగనసీమలో విహరిస్తున్న దృశ్యాన్ని సోవియట్ టెలివిజన్‌లో నేడు గ్రీనిచ్ కాలమానం ప్రకారం 11—00 గంటలకు ప్రదర్శించారు.

తెరిష్కోవ్ రోదసీనౌకలో చక్కగా భూపరిభ్రమణం చేస్తున్నట్టు సోవియట్ అధికార వార్తాసంస్థ ఈ సాయంత్రం పేర్కొన్నది. "ఆమె హాయిగా ఉంది" అనికూడా ఆ వార్తాసంస్థ తెలిపింది. రోదసీ యాత్రకు మహిళను పంపిన వార్త కూడా అధికారరీత్యా సాయంత్రమే వెల్లడించబడింది.

రష్యా రెండు దినాల క్రితం రోదసిలోకి 5 వ వోస్టాక్‌లో వదలబడిన 5వ రోదసీ యాత్రికుడు కర్నల్ వలేరీ బైకొవిస్కీతోపాటు తెరిష్కోవ్ కూడా భూ పరిభ్రమణం కావిస్తున్నది. కజకస్థాన్ నుండి ఈ వోస్టాక్ ప్రయోగము జరిగింది.

శుక్రవారం నాడు మధ్యాహ్నము 3 గంటలకు బైకొవిస్కీని రోదసిలోనికి పంపగా ఆతడు 29 భూప్రదక్షిణాలు చేసిన అనంతరం నేడు మధ్యాహ్నం 12-30 లకు తెరిష్కోవ్‌ను రష్యా శాస్త్రజ్ఞులు రోదసీయాత్రకు పంపారు. వ్లాడిమిరోవా తెరిష్కోవ్ ప్రయాణం చేస్తున్న 6వ వోస్టాక్ భూమికి 113 నుండి 144 మైళ్ళ ఎత్తున 88.3 నిమిషాల లోకసారి భూమిని చుట్టివస్తున్నది.

కర్నల్ బైకోవిస్కీ ప్రయాణము చేస్తున్న 5వ వోస్టాక్, వ్లాడిమిరోవా తెరిష్కోవ్ ప్రయాణం చేస్తున్న 6 వ వోస్టాకులు దగ్గరిగా ప్రయాణం చేస్తున్నాయని, ఇరువురూ కూడా రష్యా ప్రధాని కృశ్చేవుకు సందేశాలు పంపారు.

తొలిరోదసీ యాత్రికురాలు వలెన్‌టీనా వ్లాడిమిరోవా తెరిష్కోవ్ 26 సంవత్సరాల అవివాహిత యువతి. ఆమె ఒక ట్రాక్టర్ డ్రయివరు కుమార్తె. మొదట్లో ఆమె ఒక టైర్ ఫ్యాక్టరీలో పనిప్రారంభించింది.

ఇండియా జర్మనీ స్నేహసాధన సంఘం

భారత రాయబారిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 16

పశ్చిమజర్మనీలోని భారత రాయబారి శ్రీ పరకత్ అచ్యుతమీనన్ ఈనెల 10వ తేదీన ఫైర్‌బర్గు నగరంలో ఇండియా-జర్మనీ స్నేహసాధన సంఘం తాలూకు 24వ శాఖకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సంఘానికి జర్మనీలోని అన్నిప్రధాన నగరాల లోనూ శాఖలు యేర్పాటు చేయబడినాయి. ఈ ప్రారంభోత్సవ సమయంలోనే స్వామీవివేకానంద శతతమ జయంత్యుత్సవం కూడా నిర్వహించబడింది.

పర్ణవివక్షను వ్యతిరేకిస్తూ 700 మంది శ్వేతజాతీయులు-నీగ్రోల ప్రదర్శన

వాషింగ్‌టన్, జూన్ 16

700 మందికి పైగా శ్వేతజాతివారు- నీగ్రోలూ పర్ణవివక్షను వ్యతిరేకంగా సీటెల్ వీధులగుండా ప్రదర్శనలు జరిపారు.

60మంది 70మంది వరకుబక్కొక్క గ్రూపుగా శాంతియుతంగా నగర వీధులవెంట ప్రదర్శనలు జరిపారు. సత్వరమే వివక్షతను అంతమొందించాలనీ తాము మోసుకెళ్తున్న అట్టలపై వ్రాశారు.

190 రక్షణ పథకాలు చేపట్టినట్టు కబీర్ వెల్లడి

సిమ్లా, జూన్ 16

దేశంలోని ఇతర శాస్త్రీయ సంస్థల సహకారంతో శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా మండలి 190 రక్షణ పథకాలను ఇతరులకు చేపట్టిందని కేంద్ర శాస్త్రీయ పరిశోధనాశాఖా మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ తెలిపారు.

ఇక్కడ విలేఖరుల గోష్ఠిలోమాట్లాడుతూ, అత్యవసరపరిస్థితి దృష్ట్యా వివిధ అవసరాలను తీర్చడానికై ఈ ప్రాజెక్టులను చేపట్టవలసి వచ్చిందని అన్నారు.

ఈ 190 పథకాలలో 21 పథకాలు పూర్తి అయినవనీ అవి రక్షణ మంత్రిత్వశాఖకు అప్పగించబడినవనీ, 35 పథకాలు పైలెట్ దశకు చేరినవనీ, మిగతావి వివిధ అభివృద్ధి దశలలో ఉన్నాయనీ అన్నారు.

దేశంలో ఇదివరకేరిగిన శాస్త్రీయ పనుల వల్ల కోట్ల కొలది రూపాయల విదేశ మారక ద్రవ్యం పొదుపుఅయిందని కబీర్ అన్నారు.

ఇంతవరకు పొదుపుచేయబడ్డ విదేశ మారక ద్రవ్యం మొత్తాన్ని తెలియజేసే పట్టికను తయారు చేయవలసినదిగా శ్రీ కబీర్ శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలిని కోరారు.

జానకంపేట సుగర్ మిల్లులో చక్కెర ఉత్పత్తి

వచ్చేఅక్టోబరు నుంచి ప్రారంభం

హైద్రాబాదు, జూన్ 16

నిజామాబాదుజిల్లా జానకంపేటలో యేర్పాటుచేయబడ్డ సహకార చక్కెర మిల్లులో వచ్చేఅక్టోబరునుంచి చక్కెర ఉత్పత్తి ప్రారంభంకాగలదని ఇందుకు సంబంధించిన యేర్పాట్లు పూర్తి చేయబడుతున్నాయని తెలుస్తున్నది.

రూ. 1.48 కోట్ల వాటా ధనంతో ఈ మిల్లు యేర్పాటుపుతుంది. దీనిలో రోజుకు వందటన్నుల వరకు చక్కెర ఉత్పత్తి కాగలదని అంచనా వేయబడుతున్నది. సుమారు వెయ్యిమంది కార్మికులు యీచక్కెర మిల్లులో పనిచేయగలరని సంవత్సరానికి 16 వేల టన్నుల చక్కెరఉత్పత్తి కాగలదని భావించబడుతున్నది.

షోంబేకు ఫ్రాన్సు ప్రవేశానుమతి నిరాకరణ

ప్యారిస్, జూన్ 16

కటాంగా నాయకుడు షోంబేకు ఫ్రాన్సు భూభాగములోనికి ప్రవేశానుమతి ఇవ్వబడదనీ ఎందుకంటే ఆయన వద్దగల పత్రాలు సక్రమముగాలేవని నిన్న ఇక్కడ ప్రకటితమైనది.

షోంబే నిన్న ఇక్కడికి వచ్చారు. ఓర్లీ విమానాశ్రయములోనే ఉంచబడ్డాడు. ఫ్రాన్సులోనికి ప్రవేశించడానికి ఆయనవద్ద వీసాలేదు.

విమానాశ్రయానికి చెందిన పోలీసులు ప్రభుత్వ ఆదేశాలకోసం ఎదురు చూస్తున్నారు. పత్రికా విలేఖరులు ఫొటోగ్రాఫర్లు షోంబేను కలువకుండా దూరములో ఉంచారు.

షోంబే అలసిపోయి ఉన్నాడనీ ఇంటర్వ్యూలు ఇవ్వడని పోలీసులు విలేఖరులకు చెప్పారు.

నేత్ర చికిత్సకోసము షోంబే ఇక్కడికి వచ్చాడని ఆయన సహచరులు తెలిపారు.

శ్రీ డాంగే ఇటీవలి ప్రసంగాలు

ముఖ్యమంత్రికి రాష్ట్రరక్షణ సంఘ సభ్యుని లేఖ

హైద్రాబాద్, జూన్ 16

అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే ఇటీవల రాష్ట్రములో బహిరంగసభలలో చేసిన ప్రసంగాలను దేశరక్షణ దృష్ట్యా పరిశీలించుటకు, రాష్ట్ర రక్షణ సంఘ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ, రాష్ట్ర రక్షణ సంఘ సభ్యుడు ఒకరు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి విజ్ఞాపనచేసినట్లు తెలియుచున్నది. ఎ.పి.టి.యు.సి.సమావేశంలో దేశరక్షణ కార్యక్రమాలకు తమ సహకారాన్ని నిలుపుదల చేయుమని శ్రీ డాంగే కార్మికులను రెచ్చగొట్టినందున దేశరక్షణ వ్యతిరేక వాతావరణం రాష్ట్రములో సృష్టి కాగల ప్రమాదముందని లేఖలో పేర్కొనబడినట్లు తెలియుచున్నది.

ఎన్. సి. సి., ఎస్. సి. సి. ఆర్. ఆఫీసర్ కేడెట్ ఫ్రీ కమీషన్ ట్రెయినింగ్ శిబిరంలో శిక్షితులవిన్యాసమును రాష్ట్ర గవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేశ్ గౌరవ వందనం స్వీకరించిన దృశ్యం.

మాజీ మేయర్ రోషనలీఖాన్ మృతి

హైద్రాబాద్, జూన్ 16

హైద్రాబాదు నగర కార్పొరేషన్ మాజీమేయర్ రోషనలీఖాన్ (35) నేటి సాయంత్రం 3-15 లకు గుండెపోటు వ్యాధి వల్ల ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో మరణించారు.

నిన్నటివరకూ రోషనలీఖాన్ ఆరోగ్యంగానే ఉన్నారు. గతరాత్రిమాత్రం గుండెలో నొప్పిగా ఉందన్నారు. వెంటనే ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. ఈ సాయంత్రం ఆయన మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు.

రోషనలీఖాన్ చిన్నప్పటి నుంచి రాజకీయోద్యమాల్లో పాల్గొన్నారు. కాంగ్రెసులో చేరి విశాలాంధ్రోద్యమంలో కూడా ఆయన పాల్గొన్నారు. హిందూ ముస్లిం సమైక్యతాదర్శంతో పనిచేశారు.

ప్రస్తుతం ఆయన పాత హైద్రాబాద్ ప్రాంతంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి పాటుపడుతూ జాతీయ పారిశ్రామిక క్షేత్రంలో ఏర్పాటైన చిన్నతరహా పరిశ్రమల ఫెడరేషన్‌కు అధ్యక్షుడుగా ఉన్నారు. తాను కూడా కొన్ని పరిశ్రమలు ప్రారంభించదలిచి గత మాసంలోనే యత్రాలకోసం బొంబాయి వెళ్ళి వచ్చారు కూడా.

రేపు సాయంత్రం కాచిగూడా శ్మశానంలో 3-15 కు ఖననక్రియలు జరుగుతాయి. కాంగ్రెసు వారంతా ఈ అంత్యక్రియలకు హాజరుకావలసిందిగా నగర కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త (ఎం. ఎల్. ఏ.) ఒక ప్రకటన చేశారు.

స్వామి చిన్మయానందచే జ్ఞానయజ్ఞము

ఆగస్టు 25 నుండి హైదరాబాదు, సికింద్రాబాదు నగరములలో స్వామి చిన్మయానంద గీత 13 వ అధ్యాయం [తైత్తిరీయ ఉపనిషత్తు] జ్ఞానయజ్ఞమును నిర్వహింపనున్నారని చిన్మయా మిషన్ కార్యదర్శి శ్రీ యం. యస్. కోటీశ్వరన్ తెలుపుచున్నారు. ఉదయము 7-30 నుండి 8-30 గంటలకు, సాయంత్రము 6-30 నుండి 8 గంటలకు సికింద్రాబాదు, హైద్రాబాదునగరములలో 21 రోజులు యీ యజ్ఞము నిర్వహింపబడునని తెలియుచున్నది. రాజధానిలో శ్రీ చిన్మయానంద నిర్వహించుచున్న యజ్ఞము 7వది.

అంతరిక్ష నౌకలోనే స్నానాల గది

ముస్మందు రోదసీయాత్రికులకు వంటశాల కూడా ఉంటుందట

మాస్కో, జూన్ 16

రష్యన్ శాస్త్రజ్ఞులు ముస్మందు రోదసిలోకి పంపే అంతరిక్ష నౌకల్లో స్నానాలగది కూడా ఉంటుందట. సోవియట్ రోదసీ యాత్రికులు ఇక మీదట అంతరిక్షంలోనే నిజంగాస్నానం చేయ వీలవుతుందని యువజన పత్రిక కోంసొమోల్‌స్కాయా ప్రావదా వ్రాసింది. అంతరిక్ష నౌకల్లోనే రోదసీ యాత్రికులు వంటచేసుకొని తినగలఅవకాశం కూడా త్వరలోనే రాగలదని ఆ పత్రిక పేర్కొన్నది.

జులై 1 న త్రిపురా శాసనసభ ప్రారంభం

జూన్ 20 న పార్టీ నాయకుని ఎన్నిక

అగర్తలా, జూన్ 16

కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న త్రిపురాకు ప్రజాప్రభుత్వం ఏర్పాటై జులై 1న శాసనసభ ప్రారంభోత్సవం జరుగనున్నది.

ఢిల్లీలో చర్చలు జరిపి నిన్న తిరిగి వచ్చిన త్రిపురా ప్రాంతీయ మండలి అధ్యక్షులు శ్రీ సచీంద్రలాల్ సింగ్ ఈ విషయం తెలిపారు.

త్రిపురా ముఖ్యమంత్రిగా వ్యవహరించగల కాంగ్రెసు పార్టీ నాయకుని ఎన్నిక జూన్ 20 న జరుగుతుంది. శాసన సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక జులై 1న జరుగుతాయి.

ఈ సందర్భంగా కొందరు ప్రతిపక్ష సభ్యులు, కమ్యూనిస్టు డిప్యూటీలు విడుదల చేయబడగలరని కూడా శ్రీ సచీంద్రలాల్ సింగ్ తెలిపారు.

హత్యా ప్రయత్నానికి దారితీసిన పేకాట

పనపర్తిమేజిస్ట్రేట్ నుంచి కేసు సెషన్సుకుమార్పు

(గోలకొండ పత్రిక విలేఖరి)

వనపర్తి, జూన్ 16

వనపర్తి నివాసి బి.రాంచంద్రయ్య అను వ్యక్తి యం. రంగయ్య అను అతనిని హత్యచేయ యత్నించాడని వనపర్తి ప్రతీకు దాఖలుచేసిన చార్జిషీటుపై మేజిస్ట్రేట్ శ్రీ మీర్ హుసేన్ అలీఖాన్ మొన్న విచారణ జరిపి కేసును సెషన్సుకు మార్చారు.

పోలీసు కథనంప్రకారం మే 12 న మధ్య రాత్రి సమయంలో రామచంద్రయ్య తనతోపాటు పడుకొనివున్న తిరుమల వెంకటాచారి జేబు నుండి డబ్బును కొట్టివేయ ప్రయత్నించాడట.

అట్టి సమయంలో అక్కడే పడుకొనిఉన్న యం. రంగయ్య మేల్కొని వారించబోగా అతని గొంతుకోసి చంపుటకు ప్రయత్నించాడట. కానీ వెంకటాచారి మేల్కొని అతన్ని రక్షించాడట.

రంగయ్య పరిరోజులపాటు ఆసుపత్రిలో చికిత్సపొందాడు.

మొన్నటి విచారణలో రంగయ్య మరియు వెంకటాచారి పరిక్షింపబడ్డారు. ముద్దాయిని విచారించగా హత్యచేయ యత్నించినట్లు ఒప్పుకోలేదు.

ఎవరిపై హత్యా ప్రయత్నం జరిగిందో ఆతడు నెలవుపై వున్నట్టి కానిస్టేబుల్.

వీరు ముగ్గురు రాంచంద్రయ్య ఇంటిలో పేకాట ఆడగా, వెంకటాచారి చాలా డబ్బు గెలుచుకున్నట్టు తెలియుచున్నది. అట్టి డబ్బును రాంచంద్రయ్య దొంగిలించే ప్రయత్నములో నేజరు పత్తితో తొలుకోయుచుండగా రంగయ్య మేల్కొని వారించాడట.

అట్టి రేజరు పత్తితోనే గొంతుపై గాయమైంది.

జాతీయ రక్షణనిధికి రూ. 55 కోట్లు

న్యూఢిల్లీ, జూన్ 16

నిన్న న్యూఢిల్లీలో జాతీయరక్షణ నిధి తాలూకు కేంద్ర అకౌంటులో లెక్కవ్రాయడం పూర్తి అయిన సమయానికివిరాళాలుమొత్తం రూ.55.07 కోట్లు ఇందులో ప్రిటిష్ నుంచి అందిన రూ. 28 లక్షలమొత్తం, యితరదేశాల నుంచి అందిన రూ. 47 లక్షలమొత్తం కూడా చేరిఉంది. ఇదికాక జాతీయ రక్షణనిధికి సుమారు 1,85,468 తులాలతో సమానమయిన 21,62,558 గ్రాముల బంగారం, బంగారపు నగలు విరాళంగా అందాయి.

షియా-సున్నీ తగాదాలకు భారత ఉలేమాప్రసంగాలు కారణమట

పాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని ఆరోపణ

రావల్పిండి, జూన్ 16

నిన్న ఇక్కడ జరిగిన పాకు నేషనల్ అసెంబ్లీబడ్జెట్ సమావేశంలో అసెంబ్లీ ప్రతిపక్షనాయకుడు సర్దార్ బహదూర్ ఖాన్ బడ్జెట్ సాధారణ చర్చలో పాల్గొంటూ ఇటీవల పెక్కు ప్రాంతాలలో తటస్థించిన షియా - సున్నీ తగాదాలకు పాకిస్తాన్ సందర్శించవచ్చిన భారత ఉలేమాచేసిన ప్రసంగాలే కారణమన్న ఆరోపణ చేశారు. భారత ఉలేమా మామూలుగా పాకిస్తాన్‌ను సందర్శించి ఉపన్యాసాలివ్వటముద్దు అన్నారాయన. ఈతగాదాలను రెచ్చగొట్టుటకు దోహదముచేసిన భారత ఉలేమా ప్రసంగాలపై దర్యాప్తు చేయవలసిన అవసరమైనా ఉన్నదన్నారు.

వీటిని గురించి కోర్టువిచారణ జరిపించాలని సర్దార్ బహదూరు ఖాన్ ప్రభుత్వాన్ని కోరారు.

కల్లు ఆహార పదార్థ నిర్వచనంలోకి చేరదు

కల్తీకేసు సందర్భంగా ముద్దాయిల్ని విడుదలచేస్తూ మేజస్ట్రేట్ తీర్పు

హైద్రాబాదు, జూన్ 16

కల్లులో విషప్రయుక్తమైన క్లోరల్ హైడ్రేట్ అను పదార్థాన్ని కలిపి అమ్మిన నేరానికి హైద్రాబాద్ సెంట్రల్ కాంపౌండు కంట్రాక్టర్లపై పెట్టబడిన కేసులోని దిశులను మూడవ నగర మేజస్ట్రేట్ శ్రీ యాదగిరిరావు విడుదలచేస్తూ నిన్న తీర్పునిచ్చారు.

ఆహార పదార్థాల కల్తీ నేరం క్రింద హైద్రాబాద్ కల్లు కాంపౌండులో కల్లు అమ్మే లక్ష్మణదాస్, కాంపౌండు కంట్రాక్టర్లు ఈశ్వరయ్య, టి. సాంబయ్యలపై 242బి ఆర్.పి.సి. ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ ఆహారపదార్థాల ఇన్స్పెక్టర్ కేసుపెట్టారు. ఇన్స్పెక్టర్ 1962 డిసెంబరు 14 న హైద్రాబాద్ కల్లుకాంపౌండుకువెళ్ళి 75న.పైలకు ఒక కల్లుసీసాకొని ఎనలిస్టుకు పంపగా ఆందులో విషప్రయుక్తమైన క్లోరల్ హైడ్రేట్ అనుపదార్థం కలుపబడిఉన్నట్లు తేల్చబడింది. దానిపై కేసు నమోదు చేయబడింది.

ఇటువంటి కేసు విచారణను రావడం ఇదే తొలిపర్యాయం.

కల్లు మత్తుపానీయమేకాని ఆహార పదార్థాల నిర్వచనం క్రిందికి రాదు కాబట్టి కేసుపెట్టిన ప్రకారం చట్టరీత్యా ముద్దాయిల్ని శిక్షించే వీలు లేదనిపేర్కొంటూ మేజస్ట్రేట్ ముద్దాయిల్ని విడుదలచేశారు. హైద్రాబాద్ ఆబ్కారీచట్టంలోని 28 వ నిబంధన ప్రకారం సదరు ప్రజారోగ్యశాఖ గెజిటెడ్ అధికారి మాత్రమే కల్లు ఇతర పానీయాలలో కల్తీని గురించి తేల్చుకోడానికి వీలు దనీ ఫుడ్ ఇన్స్పెక్టర్ గెజిటెడ్ ఉద్యోగికానందున ఆతనికి కేసు అంశానికి చెందిన అధికారంలేదనీ మేజస్ట్రేట్ పేర్కొంటూ ఫుడ్ ఇన్స్పెక్టర్ కృషిని, విజాయతిని ప్రశంసించారు.

మున్సిపల్ అడ్వొకేట్ శ్రీ వి. రంగారావు ప్రభుత్వం తరఫున, శ్రీ శంకరరావు ముద్దాయిల తరఫున వాదించారు.

శ్రీ నరహరి భాగవతార్ కాలధర్మం

ప్రసిద్ధ గాయకులు, భాషాప్రవీణులు, కంచికామకోటిపీఠ శంకరాచార్య శిష్యులగు శ్రీ నరహరి భాగవతార్ నిన్నటి రోజున సికింద్రాబాద్‌లో తమ గృహములో 65 వ ఏట పరమపదించారు. ఈ రోజున శ్రీ భాగవతార్ దేహము దహనము చేయబడిన సందర్భంలో వందలాది భక్తులు, తిరుప్పావై తిరువంపానే కమిటీ సభ్యులు అంతిమదర్శనం చేసికొన్నారు.

ఇజ్రాయిల్ ప్రధాని బెన్‌గురియన్ రాజీనామా

యెరూసలెం, జూన్ 16

ఇజ్రాయిల్ ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్ (76) రాజీనామా చేసినట్లు ఈవేళ అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

1948 లో ఇజ్రాయిల్ అవతరించిన నాటినుండి కూడా డేవిడ్ బెన్‌గురియన్ ప్రధానిగా ఉంటున్నాడు. ఇప్పుడాయన అనారోగ్య కారణాల వల్ల రాజీనామా చేస్తున్నాడట.

పశ్చిమ జర్మనీతో రాజీ ధోరణిని ప్రదర్శిస్తున్న బెన్‌గురియన్ విధానాన్ని ప్రతిపక్షాలూ స్వపక్షమైన "మాపాయ" పక్షమూ కూడా యీ మధ్య విమర్శించాయి.

బెన్‌గురియన్ ముందు కూడా 1958, 1959, 1961 సంవత్సరాల్లో రాజీనామాలు చేశాడన్నారు. బెన్‌గురియన్ రాజీనామావల్ల ఇజ్రాయిల్‌లో జనరల్ ఎన్నికలు అనవసరమనీ అధ్యక్షుడు ఆర్థిక మంత్రి లెవి ఎష్కాల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా కోరవచ్చునని అనుకుంటున్నారు.

సికింద్రాబాదులో "న్యూఢిల్లీ" ఇన్స్టిట్యూట్ గుర్తింపు

సికింద్రాబాదులో పరంజ్యోతి వీధిలోనున్న న్యూఢిల్లీ ఇన్‌స్టిట్యూట్ (శాగూరు హోం) ను గుర్తించినటుల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేశారు. కిండర్‌గార్టెన్ ప్రాథమిక పాఠశాల కలిసిఉండి ఇంగ్లీషు మీడియం ద్వారా ఈ పాఠశాలను పూర్వపు మహబూబ్ కాలేజి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ యం. యస్. కోటీశ్వరన్ నిర్వహించుచున్నారు. తెలుగు, హిందీ, తమిళం, ప్రధానభాషలుగా ఏర్పాటు చేయబడినది.

హుస్మత్‌గంజ్ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశం

పూర్వము నాంపల్లి మాధ్యమిక పాఠశాలలో పిట్టపద్ధతిపై నిర్వహింపబడిన హుస్మత్‌గంజ్ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో 6 నుండి 8 తరగతులకు తెలుగు మీడియంలో వలసినన్ని సీట్లు ఖాళీగా ఉన్నవని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలుపుచున్నారు. ఈ పాఠశాల ప్రస్తుతము హిమాయత్‌నగర్‌లో గోల్‌మసీదు దగ్గర అశోకనగర్ మార్గములో పని చేయుచున్నది.

మంచికి వెళితే చెడు ఎదురా?

మా నాన్న డబ్బు కాశపడి నన్ను రెండో పెళ్ళివారికి భార్యగా చేశాడు. భర్త గుణవంతుడే. కాని అందరూ నన్ను అపార్థం చేసుకున్నారు. అక్కకంటె మిన్నగా నవతిని చూడడం, ఆమె భిడ్డను బాగుగా ప్రేమించడం నా ఆదర్శాలు. మంచికి పోయినా "నవతి" అనీ, "నవతి భర్త" అనీ చెడ్డగా అనేవాళ్ళే ఎదురైతే నేనెలా బ్రతకను? ఏడ్వలేక నవ్వుతూ బ్రతకడం ఎవరివల్ల అవుతుంది?

అనురాగంలో

—భానుమతి

(చూడండి 3వ పుట)

ప్రకటన

నాక్లయిట్ యెదుగని రాజయ్య కుమారుడు చంద్రయ్యగారు: నిలోఫర్ అడ్డ లోని జమాల్ బస్తీలో సయ్యద్ అహమద్ పాషా రజ్వీ, సయ్యద్ చాందు పాషారజ్వీ, సయ్యద్ మైమూద్ పాషా రజ్వీ, సయ్యద్, మన్సూర్ పాషారజ్వీ, శ్రీమతి షకరు బాహేగం: గార్లకు గల ఇంటి చెబరు: 8-1-318/2 ను కొనుటకు నిశ్చయించుకొని బయానాయిచ్చి యున్నాడు:

కావున పై యింటికి ఎవరికయిన ఎట్టిహక్కు, ఆక్షేపణ లున్నయెడల ప్రకటన తేది నుండి వారం రోజుల లోపున దిగువఅడ్రసుకువచ్చి మాట్లాడ గలరు. గడువు తరువాత ఎట్టి వుజరు వుండదు.

(సం) సయ్యద్ రహిముద్దీన్
సయ్యద్ అజీముహియుద్దీన్
బి. ఎ. ఎల్ ఎల్. బి.
అడ్వొకేట్లు,
మోజంజాహీమార్కెట్,
హైదరాబాద్- (ఆం. ప్ర.)
ఫోన్: (43021.)

4 వ సంయుక్త వారం

వాసు ఫిల్మ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాషిణి.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్ - హైదరాబాద్
మనోహర్ - సికింద్రాబాద్

రెండు థియేటర్లలో 3 ఆటలు:
3-15, 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

12 వ వారం!

లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి:

లవకుశ

(ఈస్ట్‌మన్ కలర్)

బసంత్ - హైద్రాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-45.

నటరాజ్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-45.

—ఛమ్రియా రిలీజ్.

నేటి రాత్రి

బుందేల్ ఖండ్ ఫిల్మ్స్ సమర్పించు:

ముల్ జిమ్

తా: ప్రదీప్ కుమార్, షకీల్, ఎస్. ఎ. అన్సారి, నిలోఫర్, నసీన్, జానీవాకర్.

ప్యాలెస్ - హైదరాబాద్
అలంకార్ - సికింద్రాబాద్
(4 రోజులు మాత్రమే.)
ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

భారతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు చవుకగా పుస్తకాల సరఫరా

న్యూఢిల్లీ, జూన్ 16

అమెరికాలో పాఠ్యగ్రంథాలను అధికంగా ప్రచురించే పెర్గెంటిస్-హాల్ (ఇది యిటీవల భారతదేశంలో గూడా రిజిస్టరు చేయబడింది.) విలియం డిమెలక్లాయ్ రచించిన "నెయ్యులారు ఫిజియోలజీ అండ్ బయోకెమిస్ట్రీ" అన్న పుస్తకం యొక్క పునర్ముద్రణ ప్రతి నొకదాన్ని యిక్కడ కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పేంకృపాల్‌కు బహూకరించింది.

పెర్గెంటిస్-హాల్ ఇంటర్నేషనల్ (న్యూజెర్సీ) అధ్యక్షుడు లియో అల్బర్ట్ యిటీవల న్యూఢిల్లీకి వచ్చినందున ఆయన ఈ ప్రతిని బహూకరించారు.

మోడరన్ బయోలజీ గ్రంథాలు మొత్తం 11 భారతదేశంలో తిరిగి ముద్రించబడుతున్నాయి. ప్రస్తుతం బహూకరించ బడిన ఈ గ్రంథం ఆ పుస్తకాలలో ఒకటి.

ప్రమాణ పూర్వకగ్రంథాల ప్రచురణకు సంబంధించిన భారతదేశం, అమెరికా సమష్టి కార్యక్రమంకింద ఈ గ్రంథాలు ప్రచురించ బడుతున్నాయి. ఈ కార్యక్రమం ఫలితంగా భారతదేశంలో ఆ పుస్తకాల చిల్లర ధర అమెరికాలో వాటిధరలో నాల్గవ వంతుకు తగ్గిపోటానికి వీలైంది.

భారతీయ విశ్వవిద్యాలయాల విద్యార్థులకు పాఠ్యగ్రంథాలను సరియైన ధరలకు, సామాన్యముగా వాటి అసలు ధరలో కనీసం మూడవవంతు ధరకు అందజేయటమే పాఠ్యగ్రంథాల పునర్ముద్రణ కార్యక్రమం ఉద్దేశమైవుంది.

ఈ కార్యక్రమంక్రింద పునర్ముద్రితమైన పాఠ్యగ్రంథాలలో "నెయ్యులాల్ ఫిజియోలజీ అండ్ బయోకెమిస్ట్రీ" పుస్తకం యిరవై ఒకటోది.

భారతదేశంలో అమెరికా గోధుమను అమ్ముటవలన సమకూడిన డబ్బు నుండి ఈకార్యక్రమానికి ధనం సమకూర్చబడుతున్నది.

జాతి విద్వేషానికి గురి అయిన బాలలు మహిళలు

మాస్కో, జూన్ 16

దక్షిణాఫ్రికాలో నెర్వోర్డు ప్రభుత్వపు జాతివిద్వేష విధానానికి గురి అయిన బాలల పరిస్థితిని గురించి వ్రాస్తూ లెండీ జోండీ అనే మహిళా విలేఖరి, నీగ్రో బాలలకై ప్రత్యేకించబడిన పాఠశాలల్లో నల్లవారికంటే తెల్లవారు గొప్పవారని, వారువిరికివి దేయులై వుండాలనీ నీగ్రో బాలలకు నిత్యం నూరి పోస్తూవుంటారని తెలియజేశారు. ఉదాహరణకు ఒక నీగ్రో పాఠశాలలో పిల్లలు టూత్‌పేస్టు ఉపయోగించరాదనే నిషేధం వుంది. "టూత్ పేస్టు తెల్లవారే ఉపయోగించాలి. మీరంతా పొయ్యి బూడిదతో పళ్లు తోముకొంటి" అని ఉపదేశం.

అవును అన్ని సౌకర్యాలూ తెల్లవారికే, బంటూ, జులూ ప్రజలకు వెట్టిచాకిరీ మాత్రమే.

విక్టోరియా ఆస్పత్రిలో పనిచేస్తుండిన ఆఫ్రికన్ స్త్రీలు తెల్లవారితో సమాన హక్కులను కోరుతూ ప్రిటోరియాలో పార్లమెంటుకు దరఖాస్తు పెట్టుకుంటే వారంతా "విచ్ఛిన్నకర చర్యలు"లో పాల్గొంటున్నారంటూ ప్రభుత్వం, 24 గంటలలో ఆస్పత్రి విడిచిపెట్టిపోవాలని వారినాదేశించింది. వారందరినీ బ్లాక్ లిస్టులో వేశారు. అంటే మరొక చోట సౌఖ్యరీ దొరకడము కల్ల.

ఇలా వుంది పరిస్థితి, అందుకనే దక్షిణాఫ్రికాలోని మహిళలంతా జాతి విద్వేషాన్ని తీవ్రంగా వ్యతిరేకించి పోరాడుతున్నారు.

రెడ్డి బీడీల కేసు విచారణ

[మా ప్రత్యేక విలేఖరి]

వనపర్తి, జూన్ 16

రెడ్డి బీడీల కేసు విషయంలో వనపర్తి మెజిస్ట్రేటు ముందు యీనెల 12 మరియు 13 వ తేదీన విచారణ జరిగింది. మొదటి రోజు విచారణలో రెడ్డి బీడీల ప్రొప్రయిటరు శ్రీ ఎస్. నరసింహారెడ్డి, వనపర్తిలో సుదుకం పెనీ సేల్స్‌మెన్ శ్రీ కృష్ణారెడ్డి, కుర్మయ్య అనువారల వాఙ్మూలము రెండవరోజున చోటేమియా, అహమదీ మియా అనువారల వాఙ్మూలాలు రికార్డు చేయబడినవి.

ప్యాసిక్యూషన్ కథనం ప్రకారం క్వాజా మహమూద్, షహాబుద్దీన్ అనువారలు స్వంతం తయారుచేసిన బీడీలపై రెడ్డి బీడీల ప్రసిద్ధ మార్కు లేబిల్స్‌ను అంటించి దొంగ వ్యాపారము సాగిస్తున్నట్లు తెలుపబడింది. ఇట్టి లేబిల్స్‌కు ఫ్యాక్టరీ గోదాము నుండి గోనిదరెడ్డి, అబ్దుల్ కరీం అను వారలు సప్లయి చేసినట్లు వనపర్తిలో విక్రయించేవారట. మొదటిఇద్దరిపై 411 సెక్షన్ క్రింద తర్వాతి ఇద్దరిపై 379 సెక్షన్ క్రింద నేరము మోపబడి ది.

ఈ కేసులు ప్రొహిబిషన్ పథాన ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ భీంరెడ్డి, నేరస్తుల పక్షాన శ్రీయుతులు ఎం. వీరయ్య, ఎం. జగన్నాథరెడ్డి, వి. మోహన్‌కుమార్ రెడ్డి. ఎ. బాలరెడ్డి అడ్వొకేట్లు విచారణలో పాల్గొంటున్నారు.

5 గురు సాక్షుల వాఙ్మూలాలను రెండు రోజుల్లో రికార్డుచేసి కేసును 25 వ తేదీకి వాయిదా వేశారు. మిగతా సాక్షుల విచారణ అప్పుడే జరుగుతుంది.

స్వర్గీయ సత్యమూర్తి కాంస్యవిగ్రహం

మద్రాసు కార్పొరేషన్ ఆవరణలో ప్రధాని శ్రీ నెహ్రూచే ఆవిష్కరణ

మద్రాసు, జూన్ 16

భాషా ప్రయుక్త సామ్రాజ్యవాద దృష్టితో యే భాషైనా ఇతర భాషలపై పెత్తనం కైలాయించ ప్రయత్నించగలదన్న పూహకలిగి దే అది పూర్తిగా వాస్తవానికి దూరమైవుంటుందన్న అభిప్రాయాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ వ్యక్తం చేశారు.

శ్రీ నెహ్రూ నిన్న ఉదయం నగర మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో కీ. శే. శ్రీ ఎస్. సత్యమూర్తి లు వెతు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో మద్రాసు మేయర్ తన స్వాగత ప్రసంగంలో చేసిన రిమార్కు- దృష్ట్యా ప్రధాని నెహ్రూ తమ 8రోజుల దక్షిణాది పర్యటనలో యెదురైన భాషాసమస్యను తిరిగి ప్రస్తావించవలసివచ్చింది.

మేయర్ తన స్వాగతోపన్యాసములో తమిళులు తమ భాష గురించి గర్విస్తుంటారని ప్రధాని నెహ్రూ శక్తి సామర్థ్యాదులు భాషా ప్రయుక్త సామ్రాజ్యవాదులు చేయు, యెలాంటి ప్రయత్నాలనైనా విచ్ఛిన్నం చేయగలవని విశ్వసిస్తున్నానన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో మేయర్ సామ్రాజ్యవాదం భాషాప్రయుక్త సామ్రాజ్యవాదంతో సహా పట్ల తెలిపిన వ్యతిరేకాభిప్రాయముతో తామే కీభవిస్తున్నామన్నారు- కొంతమంది తెలివి తక్కువ వారిలో అలాంటి ఊహలుంటే అవి యీ నవీన కాలంలో నెరవేరేవి కావన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు, ఆ విధంగా యిప్పుడు ఆలోచించే వారుంటారని తాము భావించుటలేదన్నారాయన. ప్రధాని దక్షిణాది తమ 8రోజుల పర్యటనను ముగించుకొని నేడు ఉదయం ఐ. ఎ. ఎస్. వైకౌంట్ విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. కేంద్ర ఉక్కు భారీపరిశ్రమల శాఖలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంకూడ ఆదేవిమానంలో ఢిల్లీకి వెళ్ళారు.

మీనంబాకం విమానాశ్రయంలో ప్రధాని శ్రీ నెహ్రూకు విడ్కోలు యివ్వవచ్చిన ప్రముఖులలో మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాంమేధీ, ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, తదితర రాష్ట్రమంత్రులు కలరు- ప్రధాని శ్రీ నెహ్రూనిన్న మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్ళారు.

పాండి చేరిలో

ప్రధాని శ్రీ నెహ్రూ మొన్న ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ పాండిచరి ప్రత్యేక ప్రతిపత్తినికలిగి వుంటుందన్నారు. మద్రాసు- పాండిచేరి రాష్ట్రాలమధ్య పరస్పర సహాయ సహకారములు వుండేందుకువీలుగాఉభయ రాష్ట్రాలకు కామన్ సర్వీసు లేర్పాటు చేసే అవకాశమున్నదన్నారాయన. రాష్ట్రమును ప్రగతి ప్రధాన పురోగమింపచేయుటకై రాష్ట్ర ప్రజలు అధికారులు రాజ్యాంగ సవరణలు కొరకు ఉత్సాహంతో కృషిచేయ గలరని ఆశిస్తున్నామన్నారు. అరవిందాశ్రమములో అమలు జరుగుతున్న విద్యా పథకంగురించి ప్రస్తావించి యిది బాగుగానే వున్నదని అయితే దేశవ్యాప్తంగా అన్ని స్కూళ్ళలోను ప్రవేశపెట్టుటకష్టమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన. ప్రధాని నెహ్రూ ప్రత్యేక రైలులో మద్రాసుకు వెళ్ళారు.

డా॥ రాజ్ బహదూర్ గౌడ్

రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సంఘ అధ్యక్షపదవికి డా॥ రాజ్ బహదూర్ గౌడ్ తిరిగి యెన్నికైనారు.

హైదరాబాదు, జూన్ 16

రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సంఘ అధ్యక్షపదవికి డా॥ రాజ్ బహదూర్ గౌడ్ తిరిగి యెన్నికైనారు. నిన్న జరిగిన రిజర్వుబ్యాంకు ఉద్యోగులసంఘ సర్వసభ్యసమావేశంలో సంస్థనూతన కార్యవర్గానికి యీ దిగువవారు యెన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ శివదాసన్, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు కె.వి.భద్రయ్య యం. వి. గుప్తార్, కోశాధికారి శ్రీ టి. ఎస్. వి. రంగనాథన్.

కలెక్టర్లుగా ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ల నియామకం

కనీసం ఆరు, ఏడు సంవత్సరాలైనా అనుభవముండాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 16

ఐ. ఎ. ఎస్. ఆఫీసరు ఆరు, ఏడు సంవత్సరాలు అనుభవం గడించారనే ఆనవికి సామాన్యంగా జిల్లా ఆధిపత్యాన్ని యివ్వాలని కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

"ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులు, జిల్లా పరిపాలనకు సంబంధించిన సమస్యలు" అన్న శ్రీ వి. టి. కృష్ణమాచారి నివేదికలో చేయబడిన సిఫారసులను అనుసరించి ఈ సూచన చేయటమైంది. ఆరు, ఏడు సంవత్సరాలు సేవ చేస్తే ఐ. ఎ. ఎస్. ఆఫీసరు నుంచి అనుభవం గడిస్తారు. కాబట్టి అతడు జిల్లా ఆధిపత్యాన్ని స్వీకరించటానికి తగివుంటాడు అని ఆయన అన్నారు.

రాష్ట్రాలలో నియమితులైన ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లకు కనీసం 18 నెలలైనా లెనెమ్యా, సర్వే అండ్ సెటిల్మెంట్, ట్రెజరీ విషయాలలోను, సమాజాభివృద్ధి కృషిలోను శిక్షణ యివ్వాలని గూడా శ్రీ కృష్ణమాచారి సిఫారసు చేశారు. ఆ ఆఫీసర్లు సబ్ డివిజన్‌లకు అధిపతులుగా నియమింపబడినపుడు 18 నుంచి 24 నెలల వరకు వారికి అక్కడ మరికొంత శిక్షణ యివ్వాలి.

ఆ తర్వాత రాష్ట్ర సచివాలయములో అండర్ సెక్రటరీగాను, డిపార్టుమెంటు అధికారికి డెప్యూటీగాను నియమించి వారిని ఆ పదవులలో 18 నుంచి 24 నెలల వరకు వుంచాలని గూడా సిఫారసు చేయబడింది.

రాష్ట్ర హిందీ ప్రచారక మండలి తీర్మానాలు

గుంటూరు, జూన్ 16

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి కార్యవర్గ సభ్యులు, జిల్లా మండలుల అధ్యక్ష కార్యదర్శుల సంయుక్త సమావేశం యీనెల దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్రి యొక్క విజయవాడశాఖా కార్యాలయంలో శ్రీ-యలమంచిలి వెంకటేశ్వరరావు విద్యావనం-గారి అధ్యక్షతన జరిగినది. ఈక్రింది తీర్మానములు ఏకగ్రీవంగా అంగీకరించబడినవి.

కేంద్ర ప్రభుత్వ హోం శాఖా మాత్యులు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు దక్షిణ భారత హిందీ ప్రచారసభ-మద్రాసుకు అధ్యక్షులుగా నుండుటకు దయతో అంగీకరించినందులకు యీ మండలి తన హృదయపూర్వకమైన ఆనందమును వెల్లడించుచున్నది. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు దక్షిణభారత హిందీప్రచారసభ, ఆంధ్ర, రజతోత్సవ మహాసభను ప్రారంభించుటకు హైదరాబాదు వచ్చిన సందర్భమున శ్రీవారికి ఆంధ్రప్రదేశ్‌లో హిందీప్రచారము. హిందీ టీచర్ల సమస్యలను గురించి వినతిపత్రం సమర్పించుటకు మండలి నిశ్చయించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా, ఆర్థికమంత్రులకు సెకండరీ, హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో పని చేయు హిందీటీచర్ల స్కేళ్ళు, అలవెన్సులను గురించి మెమోరాండం సమర్పించుటకు, దాని ప్రతులను యితర మంత్రులకు పంపుటకు హిందీప్రచారకమండలి సభ్యులు నిశ్చయించారు.

జూలై 21, 22వ తేదీలలో జరుగనున్న దక్షిణభారత హిందీప్రచారసభ ఆంధ్ర రజతోత్సవ మహాసభలను ఆ సందర్భమున జరుగు హిందీ ప్రచారక సమ్మేళనమును జయప్రదమొనరిచుటకు తమ సంపూర్ణ సహకారమును అందజేయవలెనని యీ మండలి ఆంధ్రప్రదేశ్‌లోని హిందీప్రచారకులందరిని కోరుచున్నది.

లహోర్, స్పితీలోయ ప్రాంతాల సర్వే

ఆకాశవాణి నుంచి ప్రత్యేక వాతావరణ సూచన

న్యూఢిల్లీ, జూన్ 16

హిమాలయాలలో లహోరు, స్పితీలోయ ప్రాంతాలను త్వరితమిత్తంభారత భూగర్భశాస్త్ర సర్వేశాఖకు చెందిన అన్వేషకుల బృందాలు పరీక్షగానుకు 1969 జూన్ 17వ తేదీనుంచి ప్రతిరోజూ ఆకాశవాణి నుంచి సాయంత్రము 5 గం. 30 ని.లు-5 గం35ని.ల మధ్య వాతావరణ పరిస్థితిని సూచిస్తూ ప్రత్యేక ప్రకటన ప్రసారం అవుతుంది.

ఈ ప్రసారం 41.75 మీటర్లపై జరుగుతుంది. ఇందుకు సంబంధించిన మార్పులేమైనా వస్తే వాటి విషయం రేడియోద్వారా ప్రకటించడం జరుగుతుంది. 1969 అక్టోబరు నెల ఆరు దాకా ఈ ప్రసారం జరుగుతుంది.

చింతపల్లి బ్లాకులో గ్రామీణ యువజన సదస్సు

హైద్రాబాదు, జూన్ 16

నల్లగొండజిల్లా చింతపల్లి బ్లాకులోని 25 గ్రామాలకు చెందిన 63 మంది యువజన ప్రతినిధుల సమావేశము ఈ నెల 8న జరిగింది. రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు సమావేశాన్ని ప్రారంభించారు.

రెండు నెలలలోగా యువజనమహాసభ జరుపుటకు సమావేశ సభ్యులు నిశ్చయించారు. సమావేశ ప్రారంభములో భారత తొలి రాష్ట్రపతి డా॥ రాజేంద్రబాబు మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి తీర్మానము చేయబడినది.

సరసధరల మందుల షాపులు

నగరములో 4 ప్రాంతాలందు త్వరలో యేర్పాటు

హైద్రాబాదు, జూన్ 16

నగర మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన సరసధరల మందుల దుకాణాలు యీ క్రింది ప్రాంతాలలో ఒక నెల రోజులలోగా యేర్పాటు చేయబడుతాయి. ఆ ప్రాంతాల పేర్లు ఇవి: మేకలబండ, హైకోర్టు దావులలో, గౌలీగూడా, కార్వాన్.

కార్పొరేషన్ స్థాయీసంఘ అధ్యక్షులు శ్రీ బన్సీలాల్ గుప్త, కార్పొరేటరు శ్రీ బి. యం. రాజ్ స్థాయీ సంఘ సభ్యులు సరసధరల మందుల దుకాణాలను యేర్పాటు చేయుటకై అనువైన స్థలం నిర్ణయించుటకు పైన పేర్కొనబడ్డ ప్రాంతాలందు మొన్న పర్యటించారు.

ప్రొఫూమో వ్యవహారంపై వ్యాఖ్యానించడానికి విల్సన్ నిరాకరణ

లండన్, జూన్ 16

బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు శ్రీ హెరాల్డు విల్సన్ మాస్కో పర్యటన పూర్తి చేసుకొని గత రాత్రి లండన్ చేరుకున్నారు.

విమానాశ్రయంలో విలేఖరులు కలుసుకున్నప్పుడు కామన్స్ సభలో చర్చ జరగడానికి ముందు ప్రొఫూమో వ్యవహారంపై వ్యాఖ్యానించడానికి విల్సన్ నిరాకరించారు.

విలేఖరులు వత్తిడి చేయగా గత కొద్ది వేలులుగా తన వద్ద ప్రొఫూమో వ్యవహారానికి సంబంధించిన సమాచారము చాలాఉందని విల్సన్ చెప్పారు.

ఆ సమాచారాన్ని చర్చించడానికి పార్లమెంటు తగిన చోటుగా భావిస్తున్నానని ఆయన అన్నారు.

ఆ సమాచారము తనకు ఇవ్వబడిందనీ దానిని ప్రధానమంత్రి మాక్మిలన్‌కు రహస్యంగా అందజేశానని విల్సన్ చెప్పారు.

జర్మన్ సమస్యపై సోవియట్ ప్రధాని కృశ్చేవ్ చాలా గట్టిగా తనతో మాట్లాడారనిఆయనఅన్నారు.

దక్షిణ వియత్‌నామ్ బౌద్ధమతస్థులపట్ల సానుభూతి

న్యూఢిల్లీ, జూన్ 16

దక్షిణ వియత్‌నామ్‌లో బౌద్ధమతస్థులు ప్రభుత్వంచే సక్రమంగా చూడబడనందుకు ప్రధాని నెహ్రూ తమ విచారాన్ని వ్యక్తంచేశారు. దక్షిణ వియత్‌నామ్ బౌద్ధులపట్ల మన సానుభూతి ఉన్నదని ఎవరికి ఏవిధంగా తోడ్పడాలో తెలియరాకు దా ఉన్నదని ప్రధాని అన్నారు. ఆ దేశంలో ఒక బౌద్ధభిక్షువు ఆత్మదహనానికి పాల్పడటం చాలా విచారకరమైన విషయమని భారత ప్రభుత్వం దక్షిణ వియత్‌నాం బౌద్ధమతస్థులకు చేయగలిగిన సహాయం తప్పక చేయగలదని వివరించారు కిరు.

భారతదేశంలో హంగరీ రాయబారి నియామకం

న్యూఢిల్లీ, జూన్ 16

జానోస్ నాగీ భారత దేశములో హంగరీ రాయబారిగా నియమితులయ్యారని భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిన్న పత్రికా ప్రకటనలో వెల్లడిచేసింది.

శ్రీ విజయా విద్యార్థి గ్రంథాలయ షష్టి వార్షికోత్సవం

తెనుగుప్పు, జూన్ 16

శ్రీ విజయా విద్యార్థి గ్రంథాలయ షష్టివార్షికోత్సవము శ్రీ వైహానుమంతరావుచే పతాకావిష్కరణతో ప్రారంభమైనది. గ్రంథాలయాధ్యక్షులు శ్రీ పద్మాపెద్దన్న అతిథులను సదస్యులకు పరిచయము చేశారు. కార్యదర్శి గ్రంథాలయ నివేదికను చదివిరి శ్రీ డి. సూర్యనారాయణరావు అధ్యక్షత వహించిరి. శ్రీ హెచ్. యస్. వి. రమణ, శ్రీ టి. భీమసేనరావు ప్రసంగించారు.

డా॥ శ్రీ పి. నారాయణరెడ్డి, శ్రీ పి. సుబ్బా కార్జునశర్మ, శ్రీ బి. బసప్ప ఉపన్యసించిన తదుపరి అధ్యక్షులు తుదిపలుకులు సుడివిరి. గ్రంథాలయము నకుఉధారముగారు 30/లు,రు.25/లు విరాళం యిచ్చెదమన్న శ్రీ పి. నాగిరెడ్డి, శ్రీ పి. రామేశ్వర రెడ్డి ని విద్యార్థి బృందమభినందించి ది.

మెడికల్ కాలేజీలలో విద్యార్థుల అడ్మిషనులు

ఈ యేడాది అదనముగా 13 వందలమందికి అవకాశం

బెంగుళూరు, జూన్ 15

దేశంలోని వివిధ వైద్యకళాశాలలలో యీ యేడాది అదనముగా సుమారు 13 వందలముది విద్యార్థులకు ప్రవేశం కల్పించబడుతుందని భారతవైద్య మండలి అధ్యక్షులు డా. సి. ఎస్. పాటిల్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

బృహస్పతి సమాచారం

సూర్యకుటుంబములోకల్లా బృహస్పతే పెద్దగ్రహం. భూమితో పోలిస్తే అది బ్రహ్మాండమైనది. చాలా దూరములో వుండటముచేత మనకది చిన్నదిగా కనిపిస్తుంది. భూమికి సూర్యుడున్న దూరం కంటె బృహస్పతి ఐదు రెట్లు ఎక్కువ దూరంలో వుంది.

సోవియటు యూనియనులోని పుల్‌కోవో ఖగోళపరిశోధనాలయంలోని వారు ఈ గ్రహాన్నిగురించి పరిశోధనలు జరుపుతున్నారు.

రోదసిలోని వాతావరణము ఎంత బాగా లేకపోయినా సరే రాతిబగళ్లు దానిని రేడియో కిరణాల ద్వారా ప్రకాశవంతంచేసే అతిశక్తిమంతమైన రేడియో టెలిస్కోపుద్వారా వారా గ్రహాన్ని పరిశీలిస్తున్నారు.

ఇంతవరకు వారు తెలుసుకున్న సమాచారం ఇది,

భూమిచుట్టూ వున్నట్టుగానే బృహస్పతి చుట్టూ కూడా రేడియోతరంగ ప్రసారమండలాలున్నాయి.

అవి భూమిచుట్టూ వున్న వాటికంటే చాలా శక్తిమంతమైనవి. ఆ రేడియో ప్రసారమండలాలు ఎన్ని సెంటిమీటర్ల బాండులో రేడియో తరంగాలను ప్రసారం చేస్తున్నాయో తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

ఇదివరలో భావించినట్లుగా ఆ మండలాలు చిన్న చిన్న తరంగాలను గాక, ఇంకా పొడుగాటి రేడియో తరంగాలనే ప్రసారం చేస్తున్నట్టు తెలిసింది.

అయితే ఈ సంగతి తెలిసినందువల్ల వచ్చేలాభం ఏమిటి? బృహస్పతినుంచి వస్తున్న రేడియో తరంగాల పొడవుకు వాటి సాంద్రతకు వున్న సంబంధమేమిటో తెలిస్తే, ఆ గ్రహముపో వాటిని పంపే మూలశక్తి ఏమిటి? అక్కడున్న ఎలెక్ట్రానుల సాంద్రత ఎంత? అయస్కాంత రంగపు స్వభావము ఏమిటి? ప్రాథమిక అణువుకున్న శక్తి ఏమిటి? మొదలయినవెన్నో తెలుసుకోవచ్చు.

సోవియటు శాస్త్రజ్ఞులు తెలుసుకున్న మరో సమాచారం ఏమిటంటే బృహస్పతిలో మనకి కనిపించే భాగములోని ఉష్ణోగ్రత "0" డిగ్రీలకంటె 100డిగ్రీలు తక్కువగానే వుందని.

శుక్రుని సమాచారం

సోవియటు శాస్త్రజ్ఞులు తెలుసుకున్న దాన్నిబట్టి శుక్రుడు, బృహస్పతి కంటే కూడా గూఢమైన గ్రహం. అది ఎప్పుడూ దట్టమైన మేఘాలచే కప్పబడి వుంటుంది. దాని ఉపరిభాగంలో ఉష్ణోగ్రత 100 డిగ్రీలు వుంటుంది.

సూర్యకుటుంబానికి చెందిన నక్షత్ర వీధిని గురించి కూడా పుల్‌కోవో లోని శాస్త్రజ్ఞులు పరిశోధనలు జరుపుతున్నారు.

ఈ నక్షత్రవీధిలో అత్యంత ముఖ్యమైన భాగాలలోని రేడియోతరంగాల మూలాధారాలకున్న దూరాన్ని వారు కొలవగలిగారు.

అంతేగాక ఇదివరలో భావించినట్లు నక్షత్రవీధిలోని ముఖ్యభాగాలు వేడిని ఉత్పత్తి చేయడంలేదని కూడా తెలుసుకున్నారు.

కాని ఆ ప్రాంతాల అయస్కాంత రంగాలనుండి కాస్మిక్ కిరణాలు వెలువడుతూ వుండవచ్చు.

ఈ రెండు గ్రహాలను గురించి ఇంకా ఎక్కువ సమాచారం తెలుసుకోడానికి సోవియటు శాస్త్రజ్ఞులు కృషి సల్పుతున్నారు.

చైనా-భారత సరిహద్దు సమస్య: ప్రశ్నోత్తరాలు-6

ఆసియా, ఆఫ్రికా దేశాల సమైక్యతపట్ల కమ్యూనిస్టు చైనా నిర్లక్ష్యం

ఆఫ్రికా, ఆసియా దేశాల సమైక్యతకు తానే పాటుపడ్డానని చెప్పుకొంటోంది చైనా ఇందులో నిజానిజాలేమిటి?

సమాధానం: 1955 ఏప్రిల్ నాటి బాండుంగ్ సూత్రాలను వివిధ దేశాలు సంపూర్ణంగా అంగీకరించడంపై ఆఫ్రికా, ఆసియా దేశాల సమైక్యత ఆధారపడి వున్నది.

బాండుంగ్ సమావేశంలో రూపొందింపబడిన పదిసూత్రాలలో ఇందులో పాల్గొంటున్న అన్ని దేశాలు కూడా ఇతరుల సార్వభౌమాధికారాన్నీ, ప్రాదేశిక సమగ్రతనూ గౌరవించి మన్నించాలనీ, ఏ దేశం యొక్క ప్రాదేశిక సమగ్రతకు లేదా రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా దురాక్రమణ చర్యలకు లేదా బెదిరింపులకు లేదా బలప్రయోగానికి దిగరాదనీ, తగాదాలను శాంతియుతమైన పద్ధతులలో పరిష్కరించుకోవాలనీ, ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోరాదనీ పేర్కొనబడింది.

అంతకు ముందు భారత దేశంతో కలిసి పంచశీలకు కట్టుబడి ఉండగలనని పరీక్షకుంటిన చైనా బాండుంగు సూత్రాలను కూడా ఆమోదించి ది.

పైకి మాటలకు మాత్రం ఇటు పంచశీలకు అటు బాండుంగు సూత్రాలకు కట్టుబడి ఉంటానే పూర్వము సుంచీకూడా అ దురాక్రమించింది చైనా.

కాని క్రియకు వచ్చేసరికి చైనా కేవలం ఇరుకు వ్యతిరేకంగా ప్రవర్తించింది.

భారత-చైనా సరిహద్దు విషయమై వివాదం పెరుకుంటూ వస్తే చివరకు 1962 అక్టోబరు 20 వ తేదీన భారత దేశంపై అకారణంగా దురాక్రమణ జరిగింది.

వీటి అన్నింటి మూలముగా ఆసియా, ఆఫ్రికా దేశాలలో శాంతిభంగ విషయమై చైనాకు శ్రద్ధలేదని స్పష్టం అవుతోంది. ఆఫ్రికా, ఆసియా దేశాల సమైక్యత విషయం చైనాకు అసలు పట్టలేదేమో.

చైనా కమ్యూనిస్టు పాలకవర్గము అనేక ఆఫ్రికా, ఆసియా దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో అనవసరముగా కల్పించుకొన్న సందర్భాలు అనేకం.

వాటి తాలూకు సాక్ష్యాధారాలు బోలెడున్నాయి.

ఇలా ప్రమేయం పెట్టుకొన్నందుకే 1956లో యునూ ప్రధానిగాఉండగా బర్మా ప్రభుత్వం బహిరంగంగానే చైనాకు నిరసన తెలిపింది.

జపాన్ ప్రభుత్వం 1958 నాటి జపాన్ ఎన్నికల సమయంలో తమ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం పెట్టుకొన్నందుకు చైనా ప్రభుత్వాన్ని బహిరంగంగానే విమర్శించి చైనా చర్యలను ఖండించి ఇరుగుపొరుగు దేశాల వారికి ఎప్పుడో ఒకప్పుడు చైనా తమదిగా, జాతి కలిగిస్తూనే వచ్చి ది.

ఒకవంక బ్రహ్మాండంగా, ఎడతెరపి లేకుండా ఆఫ్రికా, ఆసియా దేశాల సమైక్యతను గురించి బాకా కొడుతూనే అకారణముగా అన్యాయంగా ఆసియాలో మరొక దేశంపై - భారత దేశంపై పెద్ద - పెట్టున దురాక్రమణ జరిపి ఆఫ్రికా, ఆసియా దేశాల సమైక్యతకు గండి కొట్టింది చైనా. అటు తర్వాత ఈ ఉభయదేశాల మధ్య ఘనత చర్చలు ప్రారంభం కావడానికి వీలైన పరిస్థితి కల్పించడానికి ఆఫ

మహిళలకొరకు 4 శిక్షణ కేంద్రాలు

గోవాలో ఏర్పాటయ్యే సూచన

పాంజిం, జూన్ 16

మహిళలకొరకు 4 శిక్షణ కేంద్రాలను గోవాలో ప్రారంభించుటకు కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు లక్షా 20వేల రూపాయలను మంజూరుచేయగలదని బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి అచ్చమ్మజాన్ మత్తయ్ నిన్న ఇక్కడ వెల్లడించారు. శ్రీమతి అచ్చమ్మ జాన్ మత్తయ్ గోవాలో తమ నాల్గు రోజుల పర్యటనను ముగించుకొని నిన్న యిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ యీ కేంద్రాలను నెలకొల్పుటకు సాంఘిక సేవాసంస్థలు ముందుకు వస్తే వాటిని ప్రోత్సహించగలమన్నారు. బోర్డు ఆధ్వర్యాన నిర్వహించబడే వివిధ కార్యక్రమాలన్నీ అవి స్వచ్ఛందంగా పాల్గొనుటకు అవకాశమివ్వగలమని చెప్పారు.

కొడంగల్ పురపాలక సంఘ అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానానికి సభ్యుల యత్నం

[గోలకొండ పత్రిక విలేఖరి]

మహబూబ్‌నగర్, జూన్ 16

మహబూబునగర్ జిల్లాలోని కొడంగల్ తాలూకా పురపాలక సంఘ సభ్యులకు అధ్యక్షునికి మధ్య భేదాభిప్రాయాలుకలిగినట్లువిశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఎనమండుగురు సభ్యులుగల ఒక వర్గము అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానము తెచ్చుటకుప్రయత్నించుచున్నట్లు తెలియ వచ్చినది.

—....

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 16

జూన్ 16న జరుగవలసి వున్న పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సమావేశం మర్నాటికి వాయిదా వడ్డట్లు నిన్న యిక్కడ ప్రకటించబడింది.

కృష్ణా జిల్లా స్వతంత్రపార్టీ నూతన అధ్యక్షుని ఎన్నిక

విజయవాడ, జూన్ 16

కృష్ణాజిల్లా స్వతంత్ర పార్టీ సర్వసభ్య సమావేశము విజయవాడ ఏలూరు రోడ్డు నందలి జిల్లా పార్టీ కార్యాలయములో శ్రీ సుంకర సత్యనారాయణ అధ్యక్షతన యీనెల 9న జరిగినది. జిల్లాలోని వివిధ నియోజక వర్గాల నుండి నూరు మందికిపైగా కార్యకర్తలు ఉత్సాహముతో ఈ సమావేశములో పాల్గొన్నారు. రాష్ట్ర కిసాన్ సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య గుడివాడ పార్లమెంటు నియోజక వర్గములో స్వతంత్రపార్టీ తరపున పోటీచేసిన శ్రీ కోగంటి దుర్గాప్రసాదరావు, శ్రీ గుళ్ళపల్లి గోపాలకృష్ణమూర్తి, శ్రీదమ్మాలపాటి వెంకటేశ్వరరావు, శ్రీ కొత్తారు వెంకటేశ్వరరావు, శ్రీ పర్వతనేని కామయ్య గార్లు ప్రముఖులు పాల్గొన్నారు.

జిల్లాపార్టీ అధ్యక్షస్థానమునకు శ్రీ సుంకర సత్యనారాయణ ఇచ్చిన రాజీనామాను ఏకగ్రీవముగా ఆమోదించుచూ గత రెండు సంవత్సరాలుగా వారు జిల్లాపార్టీకి చేసిన సేవను కొనియాడుతూ తీర్మానించడమైనది. నూతన అధ్యక్షులుగా శ్రీ కోగంటి దుర్గాప్రసాదరావు ఏకగ్రీవముగా ఎన్నుకొనుచూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనుటకు వారికి అధికారమిస్తూ తీర్మానించడమైనది.

రాజకోట ఉపఎన్నికలో అఖండ విజయాన్ని పొందిన శ్రీ యం. ఆర్. మసానీని అభినందిస్తూ, ధైర్యముతో కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఎదుర్కొని స్వతంత్రపార్టీని ఎన్నుకొనుట ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిన రాజకోట ఓటర్లను అభినందిస్తూ తీర్మానించబడమైనది.

(స్వ. వి.)

ప్రపంచ పెట్రోలియమ్ వ్యవహారాల 6వ మహాసభ

భారతప్రతినిధి వర్గానికి డా॥ హుస్సేన్ జాహీర్ నాయకత్వం

న్యూఢిల్లీ, జూన్ 16

నేటినుండి 29వ తేదీవరకు ప్రాంక్‌ఫర్టు నగరములో జరిగే ఆరవ ప్రపంచ పెట్రోలియమ్ వ్యవహారాల మహాసభకు హాజరయ్యే భారత ప్రతినిధి వర్గానికి వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధన సంఘము డైరెక్టరు జనరల్, పదవీరీత్యా కేంద్ర ప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి అయిన డా॥ ఎస్. హుస్సేన్ జాహీర్ నాయకత్వము వహిస్తారు

అయిదుగురు సభ్యులతోకూడిన ఈ ప్రతినిధివర్గములో చమురు, సహజ వాయు కమీషన్‌కు చెందిన ముగ్గురు ఉన్నతోద్యోగులుకూడా ఉన్నారు. డా॥ జాహీర్ జూన్ 16వ తేదీన ఫ్రాంక్‌ఫర్టుకు బయలుదేరి వెళ్ళారు. ఆయన ఫ్రాన్సు ప్రభుత్వ ఆహ్వానంపై జులై 5వ తేదీనుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్సులో ఉంటారు. ఆయన ఫ్రాన్సులో ఉండే సమయములో భారత పెట్రోలియమ్‌సంస్థ నెలకొల్పడములో వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధన సంఘముతో సహకరిస్తున్న ఫ్రెంచి పెట్రోలియమ్ సంస్థను సంప్రదిస్తారు.

....—

రాష్ట్ర విద్యుత్తుశాఖ సిబ్బంది సంఘ ప్రాంతీయ అధ్యక్షుని నిరాహారదీక్ష

హైదరాబాద్, జూన్ 16

రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ సిబ్బంది సంఘ ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీరాములు యీనెల 12 నుంచి సీలేరులో నిరాహారదీక్ష పూనారు. కార్మికులకు నెలవు దినాలలో జీతాలు యివ్వాలని, ప్రాజెక్టుకుచెందిన వర్కుషాపులో పనిచేయు కార్మికులకు ఫ్యాక్టరీ చట్టం మోటారు కార్మికులకు మోటారుట్రాన్సుపోర్టుచట్టం వర్తింపచేయాలని శ్రీరాములు డిమాండ్ చేస్తున్నారు. ఇంకా ఆయన కార్మికులకు గృహవసతి, నీటి సౌకర్యం కల్పిస్తూ ఎస్. యం. ఆర్. కార్మికుల ఉద్యోగాల భాయం చేయాలని కోరుతున్నారు.

....—

శ్రీ ఎస్. రహీం మృతికి కార్పొరేషన్ విద్యాప్రచార శాఖల కమిటీ సానుభూతి

హైదరాబాదు, జూన్ 61

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన విద్యా, ప్రచార శాఖల ప్రత్యేక కమిటి సభ్యులు నిన్న సమావేశమై ఒలంపిక్ ఫుట్‌బాల్ కోచ్ శ్రీ ఎస్. ఎ. రహీం మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి తీర్మానం చేశారు.

శాంతియుత సహజీవనం:

ఆసియా దేశాల వైపు ఫిలిప్పీన్స్ వైదేశిక విధానం మొగ్గు

ప్రపంచంలోని వివిధదేశాల మధ్య ఉండవలసిన సంబంధాలలో ఈనాడు నవచైతన్యం వ్యక్తం అవుతూండడం ముదావహం. శాంతియుత సహజీవనం సాగించేందుకయి అమెరికా- రష్యాలు ప్రస్తుతం సాగిస్తూన్న యత్నాలను సర్వత్రా హర్షిస్తున్నారు. మరోవంక భారత- చైనాలమధ్య యేర్పడిన సంఘర్షణ ప్రపంచాన్ని ఆందోళన పరుస్తోంది. ఇది కేవలం చైనా తెచ్చిపెట్టిన ఆపదే. ప్రచ్ఛన్న యుద్ధం తాలూకు అవశేషాలను ఖననం చేసి శాంతియుత సహజీవనం సాగించడానికి ప్రపంచంలోని అగ్రరాజ్యాలు రెండూ ఉపక్రమిస్తూన్న తరుణంలో చైనాతో భారత దేశానికి సంఘర్షణ యేర్పడడం వల్ల దీని పరిణామాలు ప్రపంచంలో అప్పుడే వ్యక్తమవుతున్నాయి.

అటు అమెరికా రష్యాలమధ్య పెంపొందుతూన్న సద్భావం ఇటు ఆసియా ఖండంలోని రెండు పెద్ద రాజ్యాల మధ్య యేర్పడిన ఈ సంఘర్షణ ఈ రెండింటి మూలముగా చిన్న రాజ్యాలతో తీవ్రమయిన సంచలనం ఏర్పడి నూతన పరిణామాలకి దారితీస్తున్నది. ప్రపంచం అంతటా కూడా అధికారం కేంద్రీకరించేందుకై రాజ్యాలు వర్గీకరణ సూచనలు కనిపిస్తున్నాయి, వివిధ దేశాల మధ్య పెంపొందుతున్న సంబంధాలకి అనుగుణముగా ప్రతివారు సర్దుకుపోవలసి వస్తున్నది.

నాలుగురోజుల క్రితం ఫిలిప్పీన్స్, మలయా, ఇండోనీషియా దేశాల విదేశాంగ మంత్రుల మధ్య కుదిరిన సమాధానాన్ని ఆసియాలోనూ, ప్రపంచంలోనూ కూడా వస్తూన్న నూతన పరిణామాలను దృష్టిలో ఉంచుకునే గమనించవలసి ఉంటుంది. ఈ విదేశాంగ మంత్రులు ఫిలిప్పీన్స్ దీవుల రాజధాని మనిలాలో సమావేశం అయ్యారు.

ఈ సమావేశం జరిగే ముందు ఈ దేశాలవారు మలేషియా విషయంలో ఒక ఒప్పందానికి రాగలుగుతారని ఎవరూ ఊహించలేదు. కారణం ఈ మలేషియా సమాఖ్య ఏర్పడకపట్ల అటు ఫిలిప్పీన్స్‌లోనూ ఇటు ఇండోనీషియాతోనూ, తీవ్రమయిన వైముఖ్యం యేర్పడడమే సరిగా నెలరోజుల క్రితం వరకూకూడ ఇండోనీషియాఅధ్యక్షులు సుకర్నో మలయాతో రానున్న సంఘర్షణగురించే ప్రసంగిస్తూ ఉండేవారు. మలయాకి ఇండోనీషియాకీ బ్రూనై విషయంలోనే తీవ్రమయిన అభిప్రాయం భేదం ఏర్పడింది.

ఉత్తరబోర్నియా తమకు రావాలంటుంది ఫిలిప్పీన్స్. ఇలాటి పరిస్థితుల్లో సమావేశమైన ఈ మూడు దేశాల విదేశాంగ మంత్రులూ బహుత్వరగా ఒకఒప్పందం కుదుర్చుకోగలగడం అందరికీ ఆశ్చర్యాన్నీ ఆనందాన్నీ కలుగజేసింది. కేవలం మలేషియా ఏర్పాటు విషయమై తమలోగల అభిప్రాయాలు పరిష్కరించుకోవడమే కాదు. ఈ మూడు దేశాలూ ఒక కాన్‌ఫెడరేషన్‌గా యేర్పడి మరింత సన్నిహిత సంబంధాలు పెంపొందించుకోవాలని తీర్మానించుకున్నారు.

మలేషియా విషయమై ముగ్గురూ కూడా రాజీధోరణిలో వ్యవహరించడం వల్లనే ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి వీలయింది అసలు మలేషియా ఏర్పాటును మొదటినుంచీప్రతిఘటిస్తూ వచ్చిన ఇండోనీషియా తన వాదాన్ని వదులుతుంది. ఉత్తర బోర్నియో తమకు రావాలన్న వాదం విషయంలో జనవాక్య సేకరణ ఫలితాలకి కట్టుబడి ఉండడానికి ఫిలిప్పీన్స్ ఒప్పుకుంది. ఇక మలేషియాలో చేరవలసిన సింగపూరు, బ్రూనై, ఉత్తర బోర్నియా, సారవాక్‌లలో జనవాక్య సేకరణ జరిపి ఈ సమాఖ్య యేర్పాటును గురించి వారి అభిప్రాయాలు తెలుసుకోవడానికి మలయా అంగీకరించింది. రాజీమార్గంగా ఈ ఒప్పందం కుదిరినంత మాత్రంచేత ఈ వ్యవహారం ఇంతటితో పరిష్కారం అయిపోయిందని చెప్పడానికి వీలులేని మాట వాస్తవమే.

ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాభిప్రాయ సేకరణ ఏ విధంగా జరగాలి- అన్న విషయంలో అభిప్రాయభేదాలు రావడానికి ఆస్కారం ఉంది. ఈ విషయమై ఇంకా వివరాలు రూపొందాల్సి ఉంది. అయినా పారిశ్రామిక సూత్రాలపై ఏకాభిప్రాయం కుదిరినప్పుడు వివరాలు రూపొందించడములో కొన్ని ఇబ్బందులు యేర్పడినా వాటిని పరిష్కరించుకోవడం అంత దుర్ఘటం కాదు. ప్రజాభిప్రాయం అనుకూలముగా ఉన్నదని తెలుసుకున్నమీదట ఏర్పడే మలేషియా సమాఖ్య మరింత కట్టుదిట్టంగా పటిష్ఠంగా ఉంటుందనడంలో ఏలాటి సందేహమూ లేదు.

ఇక మలయా, ఇండోనీషియా, ఫిలిప్పీన్స్‌లతో కాన్‌ఫెడరేషన్ ఏర్పాటవడానికి కొంతకాలం పట్టవచ్చు. ఈ మూడు దేశాల మధ్యా సాంస్కృతికంగానూ జాతుల విషయంలోనూ కూడా ఎన్నో పోలికలు ఉన్నాయి. అయితే ఈ మూడు దేశాలూ కాన్‌ఫెడరేషన్‌గా రూపొందాలంటే ఎన్నో ఇబ్బందులు అతిక్రమించవలసి ఉంటుంది. త్వరలో ఇటువంటిసమాఖ్య ఏర్పడకపోయినా కూడా ఈ దేశాలు సన్నిహితంగా మెలగాలని తీర్మానించుకోవడమే చెప్పుకోదగిన సంఘటన.

కీలకస్థానంలో ఉన్న ఆగ్నేయాసియాలో సుస్థిరతకు ఇది ఎంతోదోహదకారి అవుతుంది. ఇదివరదాకా పాశ్చాత్య దేశాలవంక చూస్తుండిన ఫిలిప్పీన్స్ వైదేశిక విధానం ఆసియా దేశాలవైపు మొగ్గుచూపడం ఇదే మొదలు. ఈ కాన్‌ఫెడరేషన్ రూపొందితే ఈ ప్రాంతంలో అతి విశాలమైన పటిష్ఠ వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ ప్రాంతములోని దేశాలను కొద్దికొద్దిగా కబళిస్తూ ఆసియా దేశాల ప్రాదేశిక సమగ్రతకు భంగకరంగా వ్యవహరిస్తూన్న చైనా ఆటకట్టించడానికి ఇది ఒక బ్రహ్మాండమైన ఎత్తు.

—....

శాంతి భద్రతలు నెలకొల్పడం గవర్నర్ వాలెస్ నైతిక బాధ్యత: కెన్నడి

వాషింగ్‌టన్, జూన్ 16

అలబామా విశ్వవిద్యాలయంలో శాంతి భద్రతలను నెలకొల్పడం నైతికంగానూ న్యాయరీత్యానూ. గవర్నరు జార్జివాలెస్ బాధ్యత అని ప్రెసిడెంట్ కెన్నడి చెప్పారు.

వైట్‌హౌస్‌నుండి పంపిన ఒక టెలిగ్రామ్‌లో కెన్నడి పై విధంగా తెలిపారు.

ఈ విశ్వవిద్యాలయంలో మొదటి సారిగా నీగ్రో విద్యార్థులకు ప్రవేశం కల్పించడంవల్ల గవర్నరు వాలెస్, ప్రెసిడెంటు కెన్నడిలమధ్య రభస జరుగుతున్న విషయం పాఠకులకువిదితమే.

అలబామా జాతీయరక్షణదళం సభ్యులు అవసరం లేదనీ గవర్నరుగానీ లేదా స్థానిక న్యాయాధికారులుగానీ చెప్పే పర్యంతం అట్టి దళాలు ఫెడరల్ ఉత్తర్వుల క్రింద నే ఉండగలవనీ ఆయన తెలిపారు.

ఆయన తన సందేశంలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

"నీగ్రో విద్యార్థుల ప్రవేశానికి మీరు వ్యతిరేకించిన విషయం నాకు తెలుసు. కానీ అది గడచి పోయింది"

"వారు విశ్వవిద్యాలయానికి హాజరవుతున్నారు. వీలైనంత త్వరలో ఆ దళాలను ఉపసంహరించాలని నేను భావిస్తున్నాను."

—.—

సిలోన్‌లో గీత కార్మికుల కొరత

కొలంబో, జూన్ 16

సిలోన్‌లో గీసేవారి కొరత ఉన్నందున మద్యంకొరత పెరిగిపోయే అవకాశాలున్నాయి. ఇక్కడగల భారత గీతపారిశ్రామికులు సగటు నాలుగువందల విసాపన్ను చెల్లించవలసి ఉన్నందున ఇ తపన్ను కట్టలేక వారు స్వదేశానికి వెళ్ళిపోయారు.

కల్లు కంట్రాక్టర్లు భారతీయ పారిశ్రామికుల సహాయము లేనిది 200వేల చెట్లను తాము గీయించలేమని సిలోన్ ఎక్సైజు శాఖకు తెలిపారట.

సిలోన్‌కు వెయ్యిమంది భారతీయ గీతవారి అవసరం ఉన్నదని అంచనా.

—....

నిజామాబాదు జిల్లాలో కొత్తచక్కెర మిల్లులు

నెలకొల్పే ఆలోచన విరమించుమని శ్రీ యం. రామగోపాల రెడ్డి సూచన

హైదరాబాదు, జూన్ 16

నిజామాబాదు జిల్లాలో ఇంకా కొత్త చక్కెర మిల్లులు నెలకొల్పాలన్న ఆలోచనను విరమించవలసిందని సూచిస్తూ శ్రీ యం. గోపాల రెడ్డి ఎం. ఎల్. ఏ. రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రికి ఒక మెమొరాండాన్ని అందచేశారు. ఇంకా ఆయన తమ మెమొరాండములో కడెం ప్రాజెక్టు ప్రాంతాలలోను, యిదేస్థాయికిచెందిన ఇతర ప్రాంతాలలోను వీటిని యేర్పాటు చేసిన జాగుంటుందన్న అభిప్రాయాన్నివ్యక్తంచేశారు. ఎ. ఎన్. ఎస్.

—.—

కొండభాగం కూలి ఐదుగురి మృతి

గాంగ్‌టాకు, జూన్ 16

గత గురువారం రాత్రి ఇక్కడ పర్వతభాగం కూలిపడటంవల్ల ఐదుగురు చనిపోయారు; మరొకరు తీవ్రముగా గాయపడినారు.

నిజామాబాద్ వార్తలు

నిజామాబాదులో భిక్షుక సమస్య

(గోలకొండపత్రికప్రతినిధి)

నిజామాబాదు, జూన్ 16

నిజామాబాద్ పట్టణములో రోజు రోజుకు భిక్షుకుల సంఖ్య అధికమవుతున్నది. ప్రతివీధిలోనూ, పెద్ద పెద్ద హోటళ్ళముందూ, బస్సుస్టాండువద్ద రైల్వేప్లాట్‌ఫారం వద్ద వచ్చేపోయే ప్యాసింజర్ల వెంటబడి తికమకపెట్టించుచున్నారు. ఒకరు ఇద్దరు నిలబడి మాట్లాడుతూ ఉంటే అక్కడికికూడా వచ్చి అయ్యా పైసాఅని బలవంతపెట్టుచున్నారు. ఈ భిక్షుకులలో చాలమంది రోగగ్రస్తులు, కుష్ఠరోగులు కూడా వున్నారు. కుష్ఠరోగుల అవస్థను చూచితే భయంగా ఉంటుంది. ఇట్టి రోగగ్రస్తులు వీధులవెంబడి, బజారులపైన విచ్చలవిడిగా తిరుగు బాహాటంగా భిక్షుకవృత్తిని కొనసాగించుచున్నారు. రోగగ్రస్తులు తిరుగుతుంటే పట్టణంలో అంటురోగాలు వ్యాపించగలవు. వర్షాకాలంలో ఇంకా ఎక్కువ వీధులయందు దర్శనీగాఉండును. ఇక్కడికి మహారాష్ట్ర మరియు నుట్టుపట్టు జిల్లాలనుంచి వచ్చి ముష్టివృత్తిని స్వీకరించి జీవనంగడుపుతున్న వారు కూడా వున్నారు. ప్రభుత్వం, ఆరోగ్యశాఖ, మున్సిపాల్టీ ఈ విషయమై తగు చర్య తీసుకోవాలని పౌరులు అభ్యర్థిస్తున్నారు. ....

అమ్మోనియం సల్ఫేట్ బ్లాక్ మార్కెట్

(గోలకొండపత్రిక విలేఖరి)

నిజామాబాదు, జూన్ 16

నిజామాబాద్ జిల్లా తెలంగాణలో చెరుకు, వరి పండించుటలో మొదటి శ్రేణిగా పరిగణింపబడుచున్నది. ఇక్కడి వ్యవసాయదారులకు సిందీ ఎరువుపయిన ఎక్కువమోజు. సిందీ ఎరువు బ్లాక్ మార్కెట్‌లో రు. 10 ఎక్కువ అయినా కొని తీసుకవెళ్ళుచున్నారని తెలుస్తుంది. ప్రభుత్వము, వ్యవసాయశాఖ వారు తగుచర్య తీసుకొని బ్లాక్ మార్కెట్ వాళ్లను పట్టుకొని వ్యవసాయదారులకు కంట్రోల్ ధరప్రకారముఎరువులఖించునట్లుచూడవలయునని రైతులు కోరుచున్నారు.

....

కార్నివాల్

నిజామాబాదులో కార్ నేవల్ రెండు నెలలనుంచి నడుపబడుచున్నది. ఇట్టి కార్‌నేవల్‌లో జువ్వాఖానా కూడా నడుపబడుచున్నదనీ, అమాయకులువెళ్ళి అడుచడబ్బును పోగొట్టుకొనుచున్నారనీ నిజామాబాదులోని కొందరు మున్సిపల్ కౌన్సిలర్లు లైసెన్స్‌ను రద్దుపరచవలయునని కలెక్టరును కోరినట్లు తెలియుచున్నది.

....

57 గ్రాముల బంగారం జప్తు

జాన్సువాడలో ఎక్సైజ్ వాళ్ళు ఒక బంగారు కొట్టులో 57 గ్రాముల బంగారం జప్తు చేసుకొని పంచనామా చేసినట్లు తెలియవచ్చింది.

....

ఎల్లారెడ్డి మున్సిపాల్టీ సమావేశము

ఎల్లారెడ్డి మున్సిపాల్టీ ఇటీవల మున్సిపాల్టీ అధ్యక్షులు శ్రీ సి. రామచంద్రరెడ్డి అధ్యక్షతన సమావేశమైంది. ఉన్నత పాఠశాల భవనము నిర్మాణ నిమిత్తము ప్రజలనుంచి 1/8 వంతు ఫండు వసూలుచేసి పంచాయత్ ద్వారా కొంతడబ్బు, మిగిలినది జిల్లా పరిషత్తు ద్వారా తీసుకొనవలయునని తీర్మానించబడినది. గాంధీచౌక్‌లో రహదారి నిమిత్తము 16 వందలు కమిటీ మంజూరి ఇచ్చినది.

....

బెంగాల్ సువర్ణకారుల సంఘం

బెంగాల్ క్లాత్ సువర్ణకారులు ఈ మధ్య శ్రీ టి. బ్రహ్మయ్య అధ్యక్షతన సమావేశమై బంగారు కంట్రోల్ గురించి చర్చించి ఒక సంఘమును ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా శ్రీ ఎ. హన్మాండ్లు, ఉపాధ్యక్షులుగా శ్రీ లింగాద్రి మైదారం, కార్యదర్శిగా శ్రీ ఎ. ఈశ్వరయ్య, ఉపకార్యదర్శి శ్రీ యన్. బుచ్చయ్య.

....—....

తిరుపతి దేవస్థాన ఆదాయం

తిరుపతి, జూన్ 16

తిరుపతి వేంకటేశ్వర దేవస్థాన ఆదాయం 1963 ఏప్రిల్ లో రు. 932593 అని తెలుపబడుతున్నది.

వివిధ రకముల

ఆహ్లాదకరమైన ఐస్‌క్రీం

శావయ్

యొక్క ప్రత్యేకత

రెస్టారెంట్ & బార్

సరసమైన ధరలకు లిక్కర్ లభించును.

మంచి ప్రదేశంలో

లంచి & డిన్నర్ ఏర్పాట్లు గలవు

గన్‌ఫౌండ్రి, ఫోన్: 35623. హైదరాబాద్.

సున్నితముగాను, నిరవధికంగాను వ్రాయుటకు

రెస్ట్ పెన్స్ (రిజిస్టర్డు)

నమ్మకంగా, మన్నిక అయినవి

సోల్ ఏజంట్లు:

రెస్ట్ పెన్ కంపెని

15-6-567, సిద్దాంబర్ బజార్: హైద్రాబాద్-12.

(SABA)

తండ్రి పరువును కాపాడ్డానికి—భర్తకు దూరమై, బిడ్డలో నే భర్తను చూచుకునే సహనశీలగా

తనకు బిడ్డలేక, సవతి బిడ్డను కొడుకుగా ప్రేమించి, అందరూ అపార్థం చేసుకున్న కారుణ్యమూర్తిగా

ఒకరి కొకరు పోటీపడినట్లు ఉత్తమంగా నటించిన

సాంఘిక చిత్రం

జి. వరలక్ష్మి

భానుమతి

అనురూపా వారి:

అనురాగం

దర్శకుడు: రామినీడు. మాటలు: ఆత్రేయ.

పాటలు:

ఆత్రేయ, మల్లాది, కొసరాజు, నారాయణరెడ్డి.

సంగీతం: పెండ్యాల.

నిర్మాతలు: టి. హనుమంతరావు, డి. సూర్యనారాయణ.

తదితర

తారాగణం:- సుమతి, రేలంగి, రమణారెడ్డి, జానకి, పండరీబాయి, ఛాయాదేవి, గిరిజ, వాసంతి, చలం, నాగయ్య, కె. వి. ఎస్. శర్మ, రాజు మొ॥

సాగర్ & ప్యారడైజ్

(హైద్రాబాద్) (ఎయిర్ కండిషన్డు (సికింద్రాబాద్)

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

లక్ష్మీటాకీస్ వరంగల్లు రోజూ....ఆటలు (S. K. P)

రోజ్ టాకీస్ కరీంనగర్ రోజూ....ఆటలు —వాణి రిలీజ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యా శాఖ

ప్రకటన

1-8-1963 నుండి ప్రారంభించబడిన సెషన్‌కు దిగువ సాంకేతిక వృత్తులలో రాష్ట్రములోని పారిశ్రామిక శిక్షణ సంస్థలు / కేంద్రములలో ప్రవేశం పొందదలచిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి:—

1. డ్రాఫ్ట్సుమన్ (సివిల్)
2. డ్రాఫ్ట్సుమన్ (మెకానికల్)
3. ఎలక్ట్రీషియన్
4. మెకానిక్ (రేడియో)
5. మెకానిక్ (వాద్యములు)
6. కమ్మరి పని
7. వడ్రంగం
8. ఎలక్ట్రోప్లేటర్.
9. ఫిట్టర్
10. వైర్‌మన్
11. మెషినిస్టు
12. మెకానిక్ (ఐ. సి. ఇంజన్లు)
13. మెకానిక్ (మోటార్)
14. మౌల్డర్
15. పాటర్న్‌మేకర్
16. ప్లంబర్
17. షీట్ మెటల్ వర్కర్
18. టర్నర్
19. వెల్డర్ (గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్)

దిగువ సుదాహరించిన రాష్ట్ర పారిశ్రామిక శిక్షణ సంస్థలు/కేంద్రములలో వాటికి ఎదురుగా చూపబడిన ప్రకారం పై వృత్తులు బోధించబడును.

వ. నెం.	పారిశ్రామిక శిక్షణ సంస్థ/ కేంద్రము యొక్క పేరు	సంస్థలో నేర్పబడునట్టి పైన పేర్కొనబడిన వృత్తుల వరుస నెంబర్
1.	2.	3.
	I. ఆంధ్రప్రాంతం	
1.	విశాఖపట్నం పారిశ్రామికశిక్షణ సంస్థ:-	3, 7, 9, 10, 11, 14, 15, 16, 17, 18, 19.
2.	కాకినాడ పారిశ్రామిక శిక్షణ సంస్థ:-	1, 3, 4, 5, 7, 9, 10, 11, 13, 17, 18, 19.
3.	విజయవాడ పారిశ్రామికశిక్షణ సంస్థ:-	1, 3, 7, 9, 10, 11, 14, 17, 18, 19.
4.	నెల్లూరు పారిశ్రామిక శిక్షణ సంస్థ:-	1, 3, 7, 9, 10, 11, 17, 18, 19.
5.	అనంతపూర్ పారిశ్రామికశిక్షణసంస్థ:-	3, 6, 9, 11, 13, 14, 18, 19.
6.	తెనాలి పారిశ్రామిక శిక్షణ సంస్థ:-	3, 4, 6, 7, 9, 13, 14, 17, 18, 19.
7.	(పశ్చిమ గోదావరి) ఏలూరు పారిశ్రామిక శిక్షణ సంస్థ:-	3, 6, 7, 9, 10, 11, 14, 17, 18, 19.
8.	మచిలీపట్నం ఆంధ్రజాతీయ కళాశాల పారిశ్రామిక పాఠశాల:-	2, 9, 19.
	II. తెలంగాణా ప్రాంతం	
9.	హైదరాబాద్ మల్లేపల్లిలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ:-	3, 4, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 16, 17, 18, 19.
10.	వరంగల్ పారిశ్రామిక శిక్షణ సంస్థ:-	1, 3, 6, 7, 9, 10, 11, 14, 17, 18, 19.
11.	నిజామాబాద్ పారిశ్రామిక శిక్షణ సంస్థ:-	1, 2, 3, 6, 7, 9, 10, 11, 18.
12.	కొత్తగూడెం పారిశ్రామిక శిక్షణ సంస్థ.	3, 6, 9, 10, 11, 14, 16, 17, 18, 19.
13.	హైద్రాబాద్ ప్రభుత్వపాలీటెక్నిక్:-	1.
14.	హైద్రాబాద్ బొగ్గులకుంటలోని అబ్దుల్లాదిన్ సాంకేతిక శిక్షణ సంస్థ:-	3, 6, 7, 9, 13, 18.

శిక్షణ:- సాంకేతిక వృత్తుల శిక్షణా కాలం: వర్కుషాప్ నిబంధనల ప్రకారం పారిశ్రామిక ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో 6 మాసములకు తప్పని సరైన ప్లాంట్ శిక్షణతోసహా మొత్తం 2 సంవత్సరములు వుండును.

ప్రవేశమునకు విద్యాయోగ్యతలు:- 1. డ్రాఫ్ట్సుమన్(సివిల్), 2. డ్రాఫ్ట్సుమన్ (మెకానికల్), 3. ఎలక్ట్రీషియన్, 4. మెకానికల్ (రేడియో), 5. మెకానిక్ (వాద్యములు)లకు దరఖాస్తులు పంపే అభ్యర్థులు మెట్రిక్యులేషన్ లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను. ఇవికాక మిగతావృత్తులకు దరఖాస్తులుపెట్టే అభ్యర్థులు మెట్రిక్యులేషన్, ఎస్. ఎస్. ఎల్. సి. లేక సమానమైన పరీక్షకు 2 తరగతులకు తక్కువస్థాయివరకు చదివి యుండవలెను.

వయఃపరిమితి:- 1-8-1963 వరకు అభ్యర్థులు 16 సం. పూర్తిచేసియు, 25 సం. పూర్తికానట్టి మధ్య వయస్సు కలిగియుండవలెను. అయితే నిమ్నజాతులు, కొండతరగతుల అభ్యర్థులకు 1-8-1963 వరకు 28 సం. ఎక్కువ వయఃపరిమితి గలదు. మాజీ సైనికులు మరియు మాజీ స్వర్ణకారులు రాష్ట్రములో ప్రవేశమునకై అర్హులైన వారు ఇతర విధంగా యోగ్యులై వుండి 1-8-1963 కు 36, 35 సం. పూర్తికానట్టి వయస్సు కలిగి యుండవలెను.

రిజర్వేషన్లు:- నిమ్నజాతులకు సంబంధించిన అభ్యర్థులకు 12½% సీట్లు కొండతరగతులవారికి 5% సీట్లు, పైన పేర్కొనబడిన ప్రతి సంస్థలోను, ప్రతి వృత్తిలోను మహిళలకు 10 శాతం. మాజీ సైనికులకు ప్రతి సంస్థలో 5 సీట్లు రిజర్వు చేయబడియున్నవి.

శిక్షణ ఉచితం. యోగ్యులైన కొద్దిమంది శిక్షణ విద్యార్థులకు స్టయిపెండ్స్ యివ్వబడును.

దరఖాస్తు ఫారములు, ఇతర వివరములను సంస్థలకు సంబంధించిన ప్రిన్సిపాల్స్‌నుండి లిఖితపూర్వక పత్రముతో వ్యక్తిగతముగాను లేక 0-15 న. పై. స్టాంపు అంటించిన స్వాతఃపత్రము కవరు జతపరచిన దరఖాస్తులపైన పొందవచ్చును. పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములను ప్రవేశం కోరదలచిన సంస్థల ప్రిన్సిపాల్స్‌కు 5-7-1963 మధ్యాహ్నంలోపున అందునట్లు పంపవలెను.

ఇనిస్టిట్యూషన్లకు సంబంధించిన ప్రిన్సిపాల్స్‌చే తెలియజేయబడునట్టి తేదీకి ఇంటర్వ్యూ సమయంలో వయస్సు, విద్యాయోగ్యతలకు సంబంధించినట్టి ఒరిజినల్ కాపీలను అందజేయవలసియుండును. ఇంటర్వ్యూకు పిలువబడినవారు తమ స్వంత ఖర్చుతో రావలెను.

ఇతర యోగ్యతలు మామూలే. గుర్తింపబడిన మరియు ప్రభుత్వ సహాయత అనాథాశ్రమముల బాలబాలికలకు మరియు మాజీ స్వర్ణకారులకు మరియు కడుణ సైనికుల జవాన్‌ల పిల్లలకు ప్రాధాన్యత.

దరఖాస్తు ఫారములకు ఇతర వివరముల కొరకు రిక్విజేషనులకు జాయింట్ డైరెక్టర్ సాంకేతిక విద్య హైదరాబాద్‌కు అడ్రసు చేసి యెడల అట్టివి సరిశీలింపబడవు. అట్లాగే పూర్తిచేసిన దరఖాస్తు ఫారములను జ

రేడియో ధార్మికశక్తి దుష్ఫలితాలకు విరుగుడు

రేడియో కిరణాలు సోకటం వలన సంభవించే అరిష్టాలకు విరుగుడు రక్తలవణమైన సైస్టిన్ అని పశ్చిమజర్మనీ శాస్త్రవేత్తలు ప్రయోగాల ద్వారా కనుగొన్నారు. రేడియో ధార్మిక శక్తి సోకక పూర్వమే జంతువులకు సైస్టిన్ ఇంజక్షన్ ద్వారా ఇవ్వటం వలన, అవి ఎటువంటి ప్రమాదానికి గురికావు. ముందుగా సైస్టిన్ ఇవ్వకుండా ఆ ప్రమాదానికి గురైన జంతువులకు తర్వాత ఇవ్వటం వలన, అవి త్వరలోనే కోలుకొని ఆరోగ్యాన్ని పొందాయి. రేడియోధార్మిక శక్తిగల అతి ప్రమాదకరమైన ద్రవ్యం స్ట్రాన్‌టియమ్-90 రేడియో కిరణాలు సోకటం వలన శరీరంలో ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు ఋజువు చేశారు.

అంగవైకల్యానికి కారణ మేమిటి? అవయవాల పొందికలేకుండా జీవకోటిలో కొన్ని జన్మించటానికి, కురూపముతోనూ, వికలత్వముతోనూ జన్మించటానికి కారణం రసాయనిక ద్రవ్యాలా? రేడియోధార్మిక శక్తిగల కిరణాలా? పిండోత్పత్తికి మూలకారణమైన రసాయనిక రహస్యాలు ఏ పరిశోధనల వలన వెల్లడౌతాయి? రేడియో ధార్మికశక్తిగల ద్రవ్యాల వలన కలిగే నష్టాలనుండి ప్రమాదాలనుండి కాపాడటానికి, ఆ ప్రమాదాలను శాశ్వతంగా అరికట్టడానికి విరుగుడు యేమిటి?

హెలెన్‌బర్గులోని ప్రయోగాత్మక జీవశాస్త్రానికి సంబంధించిన పరిశోధనాలయంలో జరుగుతున్న పరిశోధన కార్యక్రమంలో పై చెప్పినవి కొన్ని మాత్రమే.

బాహ్య ప్రపంచానికి దూరంగా, దాదాపు నలభయిమంది జర్మన్ రసాయనిక, శారీరక జీవశాస్త్రవేత్తలు, ప్రముఖ జీవశాస్త్రవేత్త ప్రొఫెసర్ హాన్స్ లాగన్ డార్ఫ్ నాయకత్వాన ప్రాణికోటి శ్రేయస్సునుగోరి, అతి క్లిష్టమైన సమస్యల్ని పరిష్కరించటానికి పరిశోధనలు చేస్తున్నారు.

గత ఏడు సంవత్సరాల్లోవారు, రకరకాల జంతువులమీద ఎన్నో ప్రయోగాలు చేశారు. ఈ పరిశోధనాలయం పంతొమ్మిదివందల నలభయి అరులో నెలకొల్పబడింది. దీనికనికిగాని, ఇచ్చట జరిగే పరిశోధనలుగాని జర్మనీలో ఎవ్వరికీ తెలియకుండా అతి రహస్యంగా వుంచబడ్డాయి. కొన్ని అతిముఖ్యమైన పరిశోధనా ఫలితాలు, ఆయా శాస్త్రవేత్తల సాహసాలు, ఆయా శాస్త్రాల్లో నిపుణులకు, వేత్తలకు మాత్రం వైజ్ఞానిక పత్రికల ద్వారా తెలియజేయబడుతాయి.

మామూలు మనుష్యులు వాటిని చదివితే అర్థం చేసుకోలేరు. పైపెచ్చు వారికదంతా ఎదో విడ్డూరంగా వుంటుంది.

విడ్డూరమే మరి.

రకరకాల ఎలుకల మీద, ఆవుల మీద, గినియా పందులమీద, మేకల మీద ప్రయోగాలుచేసి, వాటికి పుట్టే బిడ్డలకు అంగవైకల్యాన్ని కలుగచేస్తున్నారంటే విడ్డూరంగా వుండదూ.

రెండు తలలు, రెండు తోకలు, అయిదు కాళ్ళుగల జంతువులను కృత్రిమ విధానాలద్వారా పుట్టించటములో వారు కృతకృత్యులయ్యారంటే విడ్డూరం గాదూ?

గుడ్లులోకిగాని, గర్భస్థ పిండంలోకిగాని కొన్ని రసాయనిక ద్రవ్యాలను ఇంజక్షన్ ద్వారా పంపించటం వలన, రేడియో ధార్మికశక్తిగల కిరణాలను జంతువుల శరీరంపై ప్రత్యేక స్థానాలపై ప్రసరింపచేయటంవలన ఈ విడ్డూరాలను కలిగించటం సాధ్యమని శాస్త్రజ్ఞులు ఋజువు చేశారు.

అంటే పిండోత్పత్తికి మూలకారణమైన రసాయనిక రహస్యాలను కనుగొని, జన్మరహస్యాల్ని కైవసం చేసుకోవటమే గాకుండా రసాయనిక పరిజ్ఞానంతో వాటిపై పూర్తిఅధికారాన్ని పొందగల్గారు.

రేడియో ధార్మిక కిరణాలు సోకిన జంతువుల రక్తాన్ని అత్యాధునిక పద్ధతుల్లో పరీక్షించటం జరిగింది అతిక్లిష్టమైన విధానాన్ని ఆచరించి, నష్టపోయిన పదార్థమేమిటో తెలుసుకోవటం జరిగింది.

అదే రక్త లవణం సైస్టిన్ జంతువులకు ముందుగానే సైస్టిన్ ఇవ్వటం వలన వాటిని రేడియో ధార్మిక కిరణాలు సోకినా ఎటువంటి ప్రమాదం కలగలేదు.

ఆ ధార్మిక ప్రసారానికి గురైన జంతువులకు సైస్టిన్ను తర్వాత ఇవ్వటంవలన అవి కోలుకోటం జరిగింది.

వారు కనుగొన్న ఈ నగ్నసత్యము స్ట్రాన్షియమ్ - 90 మీద వారు జరుపుతున్న ప్రయోగాలకు బలాన్ని కలిగించటమేగాకుండా దాని రహస్యాల్ని కనుగొనటానికి అహోరాత్రులు కష్టనష్టాలకోర్చి శ్రమిస్తున్నవారి ఉత్సాహాన్ని ద్విగుణీకృతం చేసింది.

ఈ ప్రమాదకరమైన ఈ రేడియో ధార్మికశక్తిగల ఈ ద్రవ్యానికి విరుగుడు కనుగొనటానికి మార్గము దొరికిందని త్వరలోనే ఈ విషయములో విజయాన్ని సాధించగలమని శాస్త్రవేత్తలు తలస్తున్నారు.

స్వర్ణకారుల పునరావాసానికి కోట్లాది రూపాయల ఖర్చు

చేయగలదని ముఖ్యమంత్రి సేన్ హామీ

కలకత్తా, జూన్ 16

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని స్వర్ణకారుల పునరావాసానికయి కోట్లకొలది రూపాయలు ఖర్చుచేయడానికి ప్రభుత్వం వెనుకాడదని ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ స్వర్ణకారులకు హామీ ఇచ్చారు.

ఇక్కడి స్వర్ణకారులు సమర్పించిన సన్మానపత్రానికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ పై హామీ ఇచ్చారు. ఈ విషయమై తాను కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయితో చర్చించగలనని చెప్పారు.

టిబెట్‌లోని ఖంపాలకు భారత అధికారులు డబ్బు ఇచ్చారన్నవార్త ఖండన

ఖాట్మండ్, జూన్ 16

నేపాల్‌లోని టిబెట్ ఖంపాలకు కొందరుభారతదౌత్యాధికారులుడబ్బు పంచి పెట్టారని ఒక స్థానిక దినపత్రిక ప్రచురించిన వార్త పూర్తిగా అబద్ధమని భారత దౌత్యవర్గాలు నిన్న ప్రకటించాయి.

నేపాల్‌కుచెందినముస్టాంగ్ ప్రాంతంలోని ఖంపాలు, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడ్డారనీ అంతేకాకుండా, కొంతమంది స్థానికప్రజలతో యాత్రికులతో రక్షణదళాలతో సంఘర్షించారనీ ఆవార్తా పత్రిక రిపోర్టులో ఆరోపించబడింది.

ఖంపాలకు విమానముపైనుండి ఆహార పదార్థాలు క్రింద వేసినట్టు కూడా ఆ రిపోర్టులో ఆరోపించబడి ఉంది.

గుమాస్తాల స్థానే యంత్రాలు

ఆఫీసులలోఅవతరించే అవకాశం

లండన్, జూన్ 16

కార్యాలయాలలో లెక్కలు చేసే యంత్రాల వినియోగం బాగా పెరగడం వల్ల రాగల 10 యేండ్లలో గుమాస్తాల సంఖ్య చాలవరకు తగ్గగలదని రాయల్ సొసైటీ కాలేజి (సాల్‌ఫర్డు) అధికారి డా॥ డబ్ల్యు. హెచ్. స్కాట్ యిటీవల యిక్కడ తెలిపారు. బ్రిటన్‌లోని కార్యాలయాలలో సుమారు రెండువేల కంప్యూటర్లు వాడబడుతున్నాయట.

భారత సైనిక పరాజయాల దర్యాప్తు నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 16

భారత సైనిక పరాజయాల దర్యాప్తు నివేదిక తమ వరకు ఇంకా రాలేదని అది ప్రస్తుతం రక్షణ మంత్రాంగ పరిశీలనలో ఉండవచ్చని ప్రధాని నెహ్రూ నిన్న పత్రికా సమావేశంలో తెలిపారు.

ఈ నివేదిక ప్రచురింపబడుతుందా? అన్న ప్రశ్నకు అవిధంగా జరుగదనే తలుస్తానన్నారు శ్రీ నెహ్రూ.

అంధులకు బ్రతుకుబాట

[అంధులు గూడా మామూలు మనుష్యులవలె జీవించటానికిగాను వారికి కావలసిన శిక్షణను ఇవ్వటం మాటలతో గూడిన పనిగాదు, అది ఒక ప్రత్యేకమైన కళ. అంధులకు బాల్యం నుండి తగు శిక్షణనిచ్చి జీవన యాత్రకు కావలసిన యోగ్యతలను కలిగించే విద్యాకేంద్రం హామ్‌బర్గులో వుంది. వారికి వృత్తివిద్యలను నేర్పటమే గాదు. తగు ఉద్యోగాన్ని చూపించటంలో గూడా ఈ విద్యా కేంద్రం తగుసహాయం చేస్తుంది.]

అంధులు గూడా మామూలు మనుష్యులుగా జీవించటానికి తగుశిక్షణ నిచ్చేవిద్యాకేంద్రంహామ్‌బర్గులో వుంది. ఆరు-పదునారు యేళ్ళమధ్య దృష్టిని పోగొట్టుకున్న వారికి, సర్వజ్ఞానాన్ని, శబ్దజ్ఞానాన్ని ఉపయోగించుకొని, భావి జీవితంలో బ్రతుకటానికి కావలసిన శిక్షణను ఈ విద్యాకేంద్రం ఇస్తుంది.

దురదృష్టవశాత్తూ, తల్లిదండ్రుల్లో చాలమందికి అంధులైన తమ పిల్లలను ఎట్లా పెంచాలో తెలియదు. వాత్సల్యానికి, ఆదరణకు కొదవ లేకపోవచ్చుగాని అంధులైన పిల్లలకు కావలసిన పరిసరాలు వేరు. వారు పెరుగవలసింది, శిక్షణ పొందవలసింది వారివంటి పిల్లల మధ్యేనని తెలియాలి.

దృష్టిలోపంవలన, మిగిలిన దృష్టి నైనా వారు ఉపయోగించుకునేట్లు పాటుపడాలి. పూర్తిగా గ్రుడ్డివారైతే, తక్కిన జ్ఞానేంద్రియాలకు తగుశిక్షణ నిచ్చి దృష్టిలోపాన్ని సవరించాలి.

ఈ విద్యా కేంద్రంలోచేరిన పిల్లల్లో ఎక్కువమందికి మొదటిసారి నాలాతోట్టి, పడకతప్ప మరేమీ తెలియదు. కొందరికి చదువుపోవటం గూడా తెలియదు. మరికొందరికి స్వయంగా అన్నంతినటం గూడా తెలియదు. ఎవరైనా తినిపించాలి.

హామ్‌బర్గు విద్యా కేంద్రంలో అంధులారకు ఒక్కొక్కరికి వారి వారి మనస్తత్వాలనుబట్టి ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది. ఏవృత్తిలో అర్థంచేసుకొని, స్పర్శ, శబ్దజ్ఞానేంద్రియాలను ఉపయోగించుకునేట్లు చేసి వారికి బ్రతుకు బాటను కల్పిస్తున్నారు.

వీరిలో జీవశాస్త్రాన్ని అభ్యసిస్తున్న వారున్నారు, విదేశీ భాషలు చదువుతున్న వారున్నారు. పైపిస్టులుగా శిక్షణ పొందుతున్న వారూ వున్నారు.

సెకండరీ పాఠశాల విద్యను పూర్తి చేసిన కొందరికి మార్బర్గు విశ్వవిద్యాలయంలో పైచదువులు చదివే అవకాశం గూడా కలిగి వారు.

అంధులారకు బ్రతుకు బాటను ప్రసాదించటానికి కంకణం కట్టుకొని, అందుకే అంకితమైన ఈ విద్యాకేంద్రానికి సాటి పశ్చిమ జర్మనీలో మరొకటి లేదు.

శిక్షణ పూర్తవగానే విద్యార్థులకు ఉద్యోగాలు చూపించటంలో విద్యాలయాధికారులే తోడ్పడుతారు.

ఈఅంధుల్లో చాలామంది ఆఫీసుల్లో అధికార హోదాల్లో వున్నారు. శిక్షణ పూర్తిచేసుకొని బాహ్యప్రపంచంలోకి వెళ్ళే ఈ అంధులకు ఒకటేలోటు, అదే చూపు. అయినా చూపున్న మానవులవలె వీరూ బ్రతుకగలరు. కళ్ళులేక పోయినా, ఇతర జ్ఞానేంద్రియాలతో వీరు కొన్ని చూడగలరు. తెలుసుకోగలరు. ఇతర మానవులవలె లోకంలో ఒకరుగా బ్రతుకగలరు.

ప్రధానోపాధ్యాయుల అలవెన్సును సత్వరమే మంజూరు చేయాలి

నగర ఉపాధ్యాయుల సంఘం తీర్మానం

హైదరాబాదు, జూన్ 16

స్టేట్ టీచర్స్ యూనియన్ హైదరాబాదు నగరశాఖ కార్యనిర్వాహక వర్గము నిన్నటిరోజున గోషామహల్ ఉన్నత పాఠశాలలో సమావేశమై ఏప్రిల్ నుండిఅక్కౌంటెంట్ జనరల్ చేసిన రాకరింపబడ్డ ప్రధానోపాధ్యాయుల అలవెన్సును మంజూరు చేసేటట్లు ప్రభుత్వం తక్షణం తగుచర్యతీసికోవాలని తీర్మానంద్వారా కోరింది. నగరోపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వామనరావు అధ్యక్షతన సమావేశమునకు అధ్యక్షత వహించారు. తరచు తబాదిలాలు, కమ్యూనిటీ కో-ఆపరేటివ్ స్టోర్సుకు సంబంధించిన సమస్యలు, విద్యావిషయ కాంశములు చర్చింపబడి త్వరలోబల్దా విద్యాశాఖాధికారితో ప్రతినిధులు చర్చింపనున్నారు.

నవచైనా వార్తాసంస్థ ఆరోపణ

చైనీయులను స్వదేశానికి వెళ్ళనీయకుండా భారత ప్రభుత్వం నిరోధించిందట

హాంగ్‌కాంగ్, జూన్ 16

260 మందికిపైగా చైనా దేశస్థులను దగాచేసి, బలవంతంపెట్టి పీపుల్స్ చైనాకు తిరిగి వెళ్ళనీయకుండా భారత ప్రభుత్వం నిరోధించిందని నవచైనా వార్తాసంస్థ ఆరోపించింది.

చైనాకు తిరిగి రావలసిన మొదటి రెండు జాబితాలలో ఈ దేశస్థుల పేర్లు ఉన్నాయని ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

జాబితాలో పేర్కొనబడిన 1337 మంది చైనీయులలో 1573 మంది మాత్రమే చైనాకు తిరిగి వచ్చారని నవచైనా వార్తాసంస్థ వ్రాసింది.

కార్పొరేషన్ స్థాయీ సంఘం ఖాళీల భర్తీకి ఎన్నికలు

హైదరాబాదు, జూన్ 16

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘ సభ్యులు 16గురిలో 8 మంది కాలపరిమితి జులై 1తో ముగుస్తుంది. ఈఖాళీలకు కొత్తవారిని ఎన్నుకొనే నిమిత్తం త్వరలో కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయబడనున్నది. కార్పొరేషన్ చట్టం ప్రకారం స్థాయీసంఘంలోని 8 మంది ప్రతిపటా రిటైరవుతుండాలి.

ఆగస్టులో జరుగనున్న కార్పొరేషన్ మేయర్ ఎన్నికకు ముందు జరుగుతున్న యీ ఎన్నికలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

మొత్తం కార్పొరేషన్ సభ్యుల సంఖ్య 94. అందులో కాంగ్రెసువారు 61 మంది మెజార్టీలో ఉన్నప్పటికీ వీరిలో మూడు నాలుగు వర్గాలేర్పడి ఏ వర్గానికావర్గం అధికస్థానాలకి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈసారి మేయర్ పదవికి, స్థాయీ సంఘ అధ్యక్షపదవికి తీవ్రమైన పోటీ ఉన్నందున డిప్యూటీ మేయర్ పదవి పట్లఎక్కువదృష్టిపోవడంలేదు. ఇప్పటి కార్పొరేషన్‌కు రానున్న సంవత్సరంతుది సంవత్సరం కాబట్టి హరిజనుని మేయరుగా ఎన్నుకోవాలని 13 గురు హరిజన సభ్యులూ కోరుతున్నారు. స్థాయీసంఘంలో తమ వాటా ఉంటేట్లు చూసుకొనేందుకు ఆయా వర్గాలవారు తీవ్రంగా పాటుపడుతున్నారట.

2 వ వారం

తగ్గింపు రేట్లపై

జూన్ 17, 18, 19, 20 తేదీలు

నటరాజ్‌లో

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మాట్నీ.

విజయ వారి:

చంద్రహారం

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి.

శ్రీరంజని, రేలంగి.

సెప్టెంబరునుండి హిందీ ప్రతికూలోద్యమం

కజగరి నాయకుడు శ్రీ అన్నాదురై ప్రకటన

తిరుచురాపల్లి, జూన్ 16

హిందీభాష పూర్తిగా అధికార భాష అయినానాడు ప్రత్యేక తమిళనాడు మిగతా దేశం నుండి విడివడడానికి ఉద్యమం అవసరమౌతుందని ప్రకటించినట్లు కజగం నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై [ఎం. పి.] నేడిక్కడొక బహిరంగసభలో తెలిపాడు.

పేర్పాటు ఉద్యమాల్ని నిషేధిస్తూ తేబడిన 16 వ రాజ్యాంగ సవరణ ప్రాథమిక హక్కులకు భంగకరమని కూడా ఆయన వ్యాఖ్యానించాడు.

సెప్టెంబరు నుండి కజగం వారు హిందీ ప్రతికూలోద్యమం ప్రారంభిస్తారనీ అది నెలల తరబడి సాగుతుందనీ శ్రీ అన్నాదురై అన్నారు.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

సెంట్రల్ రైల్వేలోని ఏ స్టేషను నుండైన బుక్ చేసిన రు: 50/- ఎక్కువ కానట్టి పార్సిళ్ళు/ గుడ్స్‌కు నష్టము కలిగిన/ పగిలిపోయినట్టి వాటికి నష్ట పరిహారములను దిగువ నుదాహరించిన స్టేషను మాస్టర్లచే 1-7-68 నుండి పరిష్కరించబడునని ఇందుమూలమున ప్రజలకు తెలియజేయనైనది.

బొంబాయి డివిజన్

విక్టోరియా టెర్మినస్, దాదర్, పైరుల్లా అండ్ పూనా.

షోలాపూర్ డివిజన్

షోలాపూర్.

భూసావల్ డివిజన్

అకోల అండ్ భూసావల్

నాగపూర్ డివిజన్

నాగపూర్ అండ్ వార్ధా

జబల్‌పూర్ డివిజన్

జబల్‌పూర్, కట్నీ అండ్ సత్నా

ఝాన్సీ డివిజన్

ఆగ్రాక్యాంట్, భోపాల్, గ్వాలియర్ అండ్ ఝాన్సీ.

సికింద్రాబాద్ డివిజన్

సికింద్రాబాద్, హైదరాబాద్-(ద) కాచిగూడ.

చీఫ్ కమర్షియల్, సూపరింటెండెంట్ (గూడ్స్) బొంబాయి వి.టి/ గూడ్స్ సూపరింటెండెంట్, సికింద్రాబాద్ మరియు గుడ్స్ సూపరింటెండెంట్ వాడి బందర్‌కు పంపిన గూడ్స్ 1-7-68 నుండి యీ స్టేషన్లకు తిరిగి పంపుటకై దరఖాస్తు చారునికి వాపసు చేయబడును. యీ సౌకర్యమును వినియోగించుకోగలరని ప్రజలను కోరనైనది.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సికింద్రాబాద్ డివిజన్

నెం: 9288/ E. D. S. తేది: 15-6-68.

దిగువ నుదాహరించిన పనులకు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, ఫైనేన్స్ డివిజన్, సికింద్రాబాద్ డివిజనులలో రిజిష్టరయిన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	పని పేరు	కంట్రాక్టు స్వరూపం	కంట్రాక్టు పైకం	ధరావతు పైకం	పూర్తిచేయవలసిన గడువు	టెండర్ డాక్యుమెంట్ మొత్తం ఖరీదు	టెండర్ డాక్యుమెంట్లు కొనుటకు దరఖాస్తు యివ్వవలసిన తేది	టెండర్ డాక్యుమెంట్లు యిచ్చే తేది.
1	2	3	4	5	6	7	8	9
1.	పద్మారావునగర్‌లో 6"×9" అండర్ గ్రౌండ్ సీవర్ వేయుట	K-2	రు. 95,208/-	రు. 880/-	4 నెలలు	రు. 7/-	19-6-68	22-6-68
2.	బొక్కల్‌గూడ నుండి వెంకటాపురం కాలనీ వరకు 6" అండర్ గ్రౌండ్ సీవర్‌లైను వేయు ప్రతిపాదన.	,,	10,655/-	266/-	2 నెలలు	5/-	,,	,,
3.	వెంకటాపురం కాలనీనుండి టెయిల్ కాంపౌండు వెనుక పద్మారావునగర్‌లో M.H.E/ 28 మెయిన్ వరకు 9"×12" అండర్ గ్రౌండ్ సీవర్ వేయుట.	,,	7,820/-	196/-	2 నెలలు	,,	,,	,,
4.	తక్కువ ఆదాయవర్గపు గృహనిర్మాణ పథకం క్రింద నిర్మింపబడిన 2 ఆర్ టి బ్లాకులకు నీటి సరఫరాకై తుకారాం గేటు వద్ద బావి త్రవ్వకం.	,,	8,250/-	207/-	3 నెలలు	,,	,,	,,
5.	సికింద్రాబాద్, మెట్టుగూడ స్మశానవాటిక వద్ద 12 సీట్లుగల డ్రైటైప్ పాయిఖానా నిర్మాణం.	,,	3,305/-	82/-	1 నెల	,,	,,	,,
6.	లాలాపేట ఫోర్టు ప్రాంతంలో ప్రస్తుతం గలవర్ ఫీస్ డ్రెయిన్ విస్తృతపరచుట.	,,	3,010/-	75/-	1 నెల	,,	,,	,,
7.	బతకమ్మకుంట రైల్వే స్కూల్ ఎదుట గల సందులకు మెటలింగ్.	,,	3,475/-	87/-	1 నెల	,,	,,	,,
8.	మహబూబ్ కాలేజిచుట్టూ గల కాలిబాటపైన 2 1/2" మందం పాబాద్‌రాయి పరచుట.	,,	11,650/-	290/-	2 నెలలు	,,	,,	,,

నోట్:— 1. టెండర్లు అడిషనల్ కమిషనర్ తరఫున అడిషనల్ సిటీ ఇంజనీర్ చే 26-6-1968 మధ్యాహ్నం 1-0 గం. వరకు తీసుకోబడి అదే రోజు సా॥ 2-0 గం. (భారత కాలమానం ప్రకారం) పై వారిచే తెరువబడును.

2. టెండ్యాళ్ళతో టెండర్ డాక్యుమెంట్లను యీ కార్యాలయము నుండి 22-6-1968 సా॥ 3-0 నుండి 5-0 గం. మధ్యన పై జాబితాలోని 7వ కాలంలో చూపబడిన పైకం చెల్లించి పొందవచ్చును. ఈ పైకం నగదులో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్‌లోని మున్సిపల్ ట్రెజరీలో చెల్లించవలెను. ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసు యివ్వబడదు.

3. కోరబడిన డిపాజిట్ పైకమును నగదులో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజనులోని మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి వివరమును టెండర్ డాక్యుమెంటులో చూపవలెను.

4. ఇంతకుముందు పంపనియెడల ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ జతపరుచవలెను.

5. మద్రాసు స్టాండర్డు స్పెసిఫికేషన్ల ప్రకారం పని నిర్వహించవలెను.

6. ఏ కారణముచూపక ఏ టెండరయిన నిరాకరించుటకు అడిషనల్ కమిషనర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్ లేక మజూరీచేయు ఇతర అధికారి హక్కు. గలిగియున్నారు.

ఎమ్. జాఫర్ మొహియుద్దీన్

అడిషనల్ సిటీ ఇంజనీర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ డివిజన్

శ్రీ పి. బసిరెడ్డి ఆరోపణలు ఖండిస్తూ ప్రభుత్వ ప్రకటన

కార్పొరేషన్ అధ్యక్ష పదవీ కాలపరిమితి యేడాదికి పరిమితమైనట్లు వెల్లడి

హైదరాబాదు, జూన్ 16

ప్రభుత్వ అభీష్టానికి వ్యతిరేకంగా పుడుటంవల్ల తన అధ్రిప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్ష పదవీ కాలపరిమితి రద్దుచేయబడినదని శ్రీ పి. బసిరెడ్డి చేసిన ఆరోపణ కేవలము నిరాధారమైనదిగా పేర్కొంటూ రాష్ట్రప్రభుత్వం నిన్న ఒక ప్రకటన చేసింది.

ఒక కంపెనీకి ప్రభుత్వం కొన్ని పరతులతో హామీ యివ్వవలెనన్న ప్రతిపాదన పట్ల తాను వెల్లడించిన అభిప్రాయాలు తన అధ్యక్షపదవీ కాలపరిమితి రద్దుకు కారణమైనట్లు ఆయన చేసిన "ఆరోపణ" కేవలం అభూతకల్పనమని ఆధారరహితమైనదని హామీల ప్రతిపాదనను ఒకసారికంటె ఎక్కువసార్లు కార్పొరేషనే కాపించినట్లు ప్రభుత్వ ప్రకటనలో వివరించబడినది.

ఒక ఇండస్ట్రియల్ ప్రాజెక్టుకు ప్రభుత్వము అనుమతియిస్తే కార్పొరేషన్ ఆర్థికసంబంధమైన హామీలు యివ్వడానికి తాను వ్యతిరేకించినట్లు శ్రీ బసిరెడ్డి తెలుపుతున్నారు.

కాని అసోసియేషన్ నిబంధనల ప్రకారం లేదా పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ నిబంధనల ప్రకారం ఆర్థిక సంబంధమైన హామీలు యివ్వడానికి ప్రభుత్వ అనుమతి పొందనక్కరలేదని అయినప్పటికీ తాను యిచ్చే హామీలు ఆస్తులకంటే ఎక్కువ కాగలవు కనుక గత ఆగస్టులో కార్పొరేషన్ అనుమతికొరకు ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని ప్రభుత్వము ప్రకటించింది.

ఈ ప్రతిపాదనను ఆమోదించుటకు మొదట ప్రభుత్వం యిష్టపడలేదని కంపెనీ డైరెక్టర్ల బోర్డులో పచ్చిన మార్పులవల్ల కొత్త పరిస్థితులు తలెత్తిన కారణాన ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవలసిందని కోరుతూ కార్పొరేషన్ గత మార్చిలో విజ్ఞప్తి చేసింది. మొదటి సిఫార్సులు తర్వాత చేయబడ్డ అభ్యర్థనలు కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు నిర్ణయంపై ఆధారపడ్డాయి. ఈ ప్రతిపాదనను పునఃపరిశీలన చేసి కార్పొరేషన్, కంపెనీలకు అంగీకారయోగ్యమైన అనేక షరతులను విధిస్తూ యివ్వటానికి అంగీకారం తెలిపింది.

కనుక ప్రభుత్వానికి కార్పొరేషన్‌కు మధ్య అభిప్రాయ భేదాలు కలవని శ్రీ బసిరెడ్డి తెలుపుతున్న కారణాలలో నిజంలేదు. ప్రభుత్వము పేర్కొన్న షరతులను పరిశీలించడానికి డైరెక్టర్ల బోర్డు సమావేశము జరిగినపుడు యీ అంశంపట్ల శ్రీ బసిరెడ్డికీ మిగతా డైరెక్టర్లకూ మధ్య భేదాభిప్రాయలేర్పడ్డ సంగతి ప్రభుత్వానికి తెలియదు. వాస్తవానికి వీటిని గురించి ఈ సందర్భములోను ప్రభుత్వమునకు తెలుపలేదు.

కంపెనీ తరఫున హామీ వుండటానికి స్వచ్ఛందంగా కార్పొరేషన్ యీప్రతిపాదనను సమర్థించింది. అలాంటప్పుడు ప్రభుత్వం ఆశ్రితపక్షపాతంతో వ్యవహరించినట్లుగా శ్రీ బసిరెడ్డి చేస్తున్న ఆరోపణలో అర్థమేమీలేదు. అది కేవలము అభాండమేకాక అపోహలు తలెత్తడానికి అవకాశమిస్తున్నది.

బోర్డు అధ్యక్షునిగా నియమించిన సమయంలో శ్రీ బసిరెడ్డి పదవీ కాలపరిమితిని ప్రభుత్వం నిర్దుష్టంగా నిర్ణయించిన మాట యథార్థమే. కాలపరిమితి రద్దు అయ్యేలోపల దీనిని యెప్పుడయినా నిర్దేశించడానికి ప్రభుత్వానికి హక్కువున్నది.

నియమితుడయిన డైరెక్టరును మార్చవలెనన్న అభిప్రాయము కలిగినప్పుడు రాజీనామా పత్రం దాఖలు చేయుమని ఆయనను ప్రభుత్వం కోరడం సాంప్రదాయం ఆ ప్రకారము ప్రభుత్వము కోరినప్పటికీ శ్రీ బసిరెడ్డి దురదృష్టవశాత్తు దానిని మన్నించలేదు.

కార్పొరేషన్ అధ్యక్ష పదవీ కాలపరిమితి, అధ్యక్ష నియామకం జరిగిన తేదీనుంచి ఒక యేడాది వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది.

2 వ వారం

తగ్గింపు రేట్లపై

జూన్ 17, 18, 19, 20 తేదీలు

నటరాజ్‌లో

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మాట్నీ.

విజయ వారి:

చంద్రహారం

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి.

శ్రీరంజని, రేలంగి.

వివేకవర్ధిని ఎడ్యుకేషన్ సొసైటీస్

సాంకేతిక పాఠశాల (టెయిలరింగ్ శాఖ)

గౌలిగూడ, అశోక్ టాకీసువద్ద. హైదరాబాద్.

ఈ పాఠశాల 11-6-68న తెరువబడినది. టెయిలరింగ్, కట్టింగ్ మరియు ఎంబ్రాయిడరీలో తరగతులకు ప్రవేశములు పారంభించబడియున్నవి. సాంకేతిక విద్యాబోర్డువారి నిర్దేశించబడు పరీక్షకు విద్యార్థులకు శిక్షణ యివ్వబడుచున్నది.

వివరములకు సాంకేతిక పాఠశాల ప్రిన్సిపాల్‌తో సంప్రదించండి లేక వ్రాయండి.

(సం) ఆర్. వి. మధేకర్

గౌరవ కార్యదర్శి.

(A. A.) వి. వి. ఎడ్యుకేషన్ సొసైటీ.

4 రోజులు మాత్రమే

అనుపమా ఫిల్మ్స్:

ఈడూజోడూ (తెలుగు)

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.

★ జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, హేమలత, మణిమాల.

కమల్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

ప్రతిరోజు 2 ఆటలు: 6-00, 9-30 గం॥

5 వ వారం శ్రీ రామా-వరంగల్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and published by N. Narotham Reddy M. A, for the Golkonda publication Ltd. at Golkonda printing press Hyderabad- (A.P)